సహకార స్ఫూర్తి

విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అంతర్గత పత్రిక

త్రైమాస పత్రిక

సంపుటి 1 సంచిక 1 ఏప్రిల్ - జూన్ 2026

ఆర్థిక తుఫాను పొంచి ఉందా..?

సహకార అర్బన్ బ్యాంకింగ్‌లో వీసీబీ సరికొత్త రికార్డుతో అగ్రస్థానం

- జేవి సత్యనారాయణమూర్తి, ఛైర్మన్

సహకార స్ఫూర్తి త్రైమాసిక పత్రిక
సంపుటి - 1
సంచిక - 1

సంపాదకులు
డా॥ చెలికాని కృష్ణమోహన్ రావు,

సంపాదక వర్గం
సి.ఎ. వి. చంద్రశేఖర్
సి.హెచ్. కోటేశ్వరరావు
ప్రొ॥ ఎన్. అంజయ్య
సి.ఎమ్.ఎ. జొన్నలగడ్డ ప్రసాద్
సి.ఆర్. సుకుమార్
ఎమ్.వి.ఎస్.ఎస్.ఎన్.ఎస్.ప్రసాద్

సమన్వయ కర్త
శ్రీలేఖ మన్నే

Published by
THE VISAKHAPATNAM COOPERATIVE BANK LTD
CENTRAL OFFICE :
47-3-27/3, 5th Lane, Dwarakanagar,
Visakhapatnam-530 016

Printed at
MODERN POWER PRESS
Visakhapatnam

* సహకార స్ఫూర్తి పత్రిక 4
* ఆర్థిక తుఫాను పొంచి ఉందా..? 2026-27 సంవత్సరంలో సహకార బ్యాంకులపై భారత ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల ప్రభావం 5
* సహకార అర్బన్ బ్యాంకింగ్‌లో వీసీబీ సరికొత్త రికార్డుతో అగ్రస్థానం 9
* సహకార వ్యవస్థ - చారిత్రక పరిణామ క్రమం 11
* Importance of a Cooperative Banker 14
* 15 రోజులు.. 60 బ్రాంచి స్థాయి మహాసభలు 17
* Cyber Literacy – The Need of the Hour 18
* Importance Of Documentation In Loan Processing 21
* ప్రగతి పథంలో పిఠాపురం బ్రాంచ్ 22
* Great UPI Love Triangle 23
* Knowledge Share Bytes 26
* సహకార బ్యాంకింగ్‌లో అత్యంత విజయవంతమైన నమూనాలు రాబోబ్యాంక్, డెజార్డిన్స్ గ్రూప్: 27
* యువతను ఆలోచింపజేసిన అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు 29
* Achievers Corner 31

సహకార చైతన్య దీపిక

మన విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ బోర్డు తీర్మానం ప్రకారం బ్యాంక్ న్యూస్‌లెటరును కొత్త రూపంలో, "సహకార స్ఫూర్తి" పత్రికగా మీ ముందుకు తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉంది. ఇది కేవలం పత్రిక పునఃప్రారంభం మాత్రమే కాదు; మనందరి విద్యకు, జ్ఞానానికి, ఉమ్మడి అభివృద్ధికి ఒక కొత్త వేదికగా నిలుస్తుందని ఆశిస్తున్నాం.

ప్రస్తుతం బ్యాంకింగ్ రంగం వేగంగా మారుతోంది. టెక్నాలజీ, కొత్త నిబంధనలు, కస్టమర్ల అంచనాలు, పోటీ వంటి అంశాల్లో ప్రతిరోజు మార్పు జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఒక సహకార బ్యాంక్ బలం కేవలం వ్యాపారం మీదే ఆధారపడి ఉండదు. ఉద్యోగుల, నాయకుల జ్ఞానం, నిబద్ధత, విలువలపైనకూడా ఆధారపడి ఉంటుంది. సహకార బ్యాంకర్లుగా మనం సహకారం, సేవ, ప్రజాస్వామ్యం, సమాజాభివృద్ధి అనే విలువలపై నడిచే ఒక గొప్ప ఉద్యమంలో భాగస్వాములం. వ్యాపారంతో పాటు మన సహకార సంస్కృతిని, వృత్తి నైపుణ్యాన్ని, సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేయాలి. అందుకు ఒకరి జ్ఞానాన్ని ఒకరు పంచుకోవడం సహకార సంస్కృతిలో ఒక భాగం. మన సంస్థలో ఈ సంస్కృతి పెరగాలి.

మన బ్యాంకులోని ప్రతి శాఖలోనూ పంచుకోవడానికి ఎన్నో మంచి అనుభవాలు ఉన్నాయి. ప్రతి ఉద్యోగి దగ్గరా అద్భుతమైన ఆలోచనలు ఉన్నాయి. ప్రతి సవాలులోనూ మనందరికీ ఉపయోగపడే పాఠాలు ఉంటాయి. రోజువారీ బ్యాంకింగ్ పనుల్లో మనకు ఎదురయ్యే సాధారణ అనుభవాలే మనకు ఉత్తమ గురువులుగా మారుతాయి. ఈ అనుభవాలను అందరితో పంచుకోవాలి. అందుకని, ప్రతి శాఖ, విభాగంలోని ఉద్యోగులు తమ క్షేత్ర స్థాయిలో అనుభవాలు, కొత్త పద్ధతులు, కస్టమర్ల విజయగాథలపై వ్యాసాలు రాస్తూ ఈ పత్రికలో చురుకుగా పాలుపంచుకోవాలని కోరుచున్నాం.

కనుక, "సహకార స్ఫూర్తి" కేవలం చదివే పత్రికగా కాకుండా, మన ఆలోచనలను పంచుకునే ఒక సజీవ వేదికగా మారాలి. మనందరి ఉమ్మడి భాగస్వామ్యంతోనే ఈ పత్రిక విజయవంతం అవుతుంది. మన నైపుణ్యాలను మెరుగుపరుచు- కుంటూ, పరస్పర సహకారంతో బ్యాంకుని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్దాం. మన సహకార ఉద్యమ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తూ, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధి ప్రయాణంలో ఈ పత్రిక ఒక విలువైన మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాం. పత్రిక ప్రచురణకి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు.

సంపాదకవర్గం



ఆర్థిక తుఫాను పొంచి ఉందా..?

* 2026-27 సంవత్సరంలో సహకార బ్యాంకులపై భారత ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల ప్రభావం.
* ఇటీవల కాలంలో వెలువడిన అంతర్జాతీయ రేటింగ్ సంస్థల నివేదికలు ఏం చెబుతున్నాయి.
* డిపాజిట్ల సేకరణ, రుణాల మంజూరు, వసూళ్లపై పడే ప్రభావం ఏమిటి.

సిఆర్ సుకుమార్, డైరెక్టర్

స్థూల ఆర్థికాంశాలు ఎంతో ముఖ్యం

ఆర్థిక వేత్తలు తరచుగా ఆర్థికాభివృద్ధి, వర్తక లోటు, ముడి చమురు ధరలు, రూపాయి మారకం విలువ.. తదితర స్థూల ఆర్థికాంశాలను ప్రస్తావిస్తూ ఉంటారు. కానీ బ్యాంకు శాఖల ఉద్యోగులు, మేనేజర్లు ఈ విషయాలను సాధారణంగా పట్టించుకోరు. ఇది తమకు సంబంధం లేని వ్యవహారమని, వార్తాపత్రికల్లో రాయటానికి, ప్రసార సాధనాల్లో చర్చించటానికి మాత్రమేనని అనుకుంటారు. కానీ అది సరైన ఆలోచన కాదు.

బ్యాంకు మేనేజర్లు మంజూరు చేసే ప్రతిరుణం, సేకరించే ప్రతి డిపాజిట్, మొండి బకాయిల వసూళ్లు.. ఇవన్నీ 19 మే 2026 నాటి **'ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్'** నివేదిక ప్రస్తావించిన ముఖ్యమైన ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్నాయని గుర్తించాలి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవివరమైన అంచనాలు ఈ నివేదికలో ఉన్నాయి. ఇదేదో లెక్కల గొడవ, మనకు సంబంధం లేదు- అనుకోవటం తప్పు. రుణ గ్రహీతలు, డిపాజిటర్ల ప్రవర్తన, ఖాతాదార్ల ఆర్థిక శక్తియుక్తులను ప్రభావం చేసే విషయాలపై సవివరమైన విశ్లేషణను ఈ నివేదిక అందిస్తోంది. మీ రోజువారీ బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే స్పష్టమైన మార్గదర్శకాలు ఇందులో ఉన్నాయి. దీన్ని అర్థం చేసుకోవటం బ్యాంకింగ్ నిపుణులకు, ఉద్యోగులకు తప్పనిసరి.

మొదటి భాగం: భారత ఆర్థిక వ్యవస్థ ముఖ చిత్రం

1) వృద్ధి రేటు 6.7 శాతమే

గత ఆర్థిక సంవత్సరం (2025-26) లో మనదేశంలో వృద్ధి రేటు 7.6 శాతం కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) లో ఇది 6.7 శాతానికి తగ్గిపోతుందని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ అంచనా వేసింది. ఈ మందగమనానికి ఆరు ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. అవి:

- ముడి చమురు ధరలపై పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం
- అధిక ద్రవ్యోల్బణం
- విదేశీ పెట్టుబడుల ఉపసంహరణతో రూపాయి విలువ పతనం కావటం.
- ఆర్థిక భారాన్ని తగ్గించటానికి ప్రభుత్వం మూలధన వ్యయం (కేపిటల్ ఎక్స్పెండేచర్) లో కోత విధించటం.
- అంతర్జాతీయ వాణిజ్యంలో క్షీణత
- 2026 మధ్యకాలం నుంచి వ్యవసాయ రంగంపై 'ఎల్ నినో' ప్రభావం పడటం.

ఒక బ్యాంకు ఉద్యోగిగా ఈ అంశాలను సరైన రీతిలో అర్థం చేసుకోవాలి. వృద్ధి రేటు గత ఏడాది కంటే తగ్గుతుందనే విషయాన్ని అంతర్జాతీయ రేటింగ్ సంస్థల నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దీని వల్ల సహకార బ్యాంకులు అందించే రుణాలపై ఆధారపడి ఉపాధి

పొందే సొంత వ్యాపారులు, చిన్న వ్యాపారులు, సూక్ష్మ-చిన్న-మధ్యతరహా సంస్థల యజమానులు, రైతులపై ఒత్తిడి పెరిగిపోతుంది. అంతేగాక అన్ని రంగాల్లో వృద్ధి సమానంగా ఉండదు.

2) చమురు ధర 95 డాలర్లకు మించిపోవటం

ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఒక బ్యారెల్ చమురు ధర సగటున 110 డాలర్లు ఉంటుందని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ అంచనా వేసింది. అదే విధంగా రెండో త్రైమాసికంలో 100 డాలర్లు, మూడో త్రైమాసికంలో 90 డాలర్లు, నాలుగో త్రైమాసికంలో 80 డాలర్లు ఉంటుందని పేర్కొంది. సంవత్సరం మొత్తం మీద చూస్తే సగటున 95 డాలర్ల ధర పలుకుతోంది. చమురు ధర 10 డాలర్లు పెరిగితే మనదేశంలో ఆర్థిక వృద్ధి రేటు 0.44 శాతం (44 బేసిస్ పాయింట్లు) తగ్గుతుంది. ఒక వేళ పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమై, దీర్ఘకాలం పాటు కొనసాగితే ముడి చమురు ధర 120 డాలర్లకు చేరి మనదేశంలో వృద్ధి రేటు మరింత తగ్గి 5.6 శాతానికి పడిపోతుంది.

ఎన్నో రకాలైన వ్యాపార, వ్యవసాయ కార్యకలాపాల మీద ఇది ప్రభావం చూపుతుంది. రవాణా, సరుకు నిర్వహణ, చిన్న, మధ్యతరహా ఉత్పాదక యూనిట్లు, ఆటోమొబైల్ విడిభాగాల తయారీదార్లకు వ్యాపారం క్షీణిస్తుంది. డీజిల్ వినియోగించే రైతులు, మత్స్యకారులకు ఖర్చులు పెరిగిపోతాయి. సహకార బ్యాంకులు అధికంగా రుణాలు ఇచ్చేది ఇటువంటి వారికే అనేది గమనించాలి. ఇంధన ఖర్చులు పెరిగినప్పుడు లాభాలు తగ్గి, అప్పులు తీర్చే సామర్థ్యం క్షీణిస్తుంది. దీనివల్ల బ్యాంకులకు మొండి బాకీల (ఎన్పిఏ) సమస్య తలెత్తుతుంది.

3) అధిక ద్రవ్యోల్బణం

ద్రవ్యోల్బణం అనూహ్యంగా పెరిగే ముప్పు కనిపిస్తోంది. ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ విశ్లేషణ ప్రకారం వినియోగ ధరల ద్రవ్యోల్బణం (సిపిఐ) ఈ ఆర్థిక సంవత్సరంలో 4.4 శాతానికి (2025-26లో 2.1 శాతం), టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్లూపిఐ) 5 శాతానికి (2025-26లో 0.7 శాతం) పెరుగుతుందని అంచనా. మూడో త్రైమాసికంలో (2026 అక్టోబరు నుంచి డిసెంబరు వరకూ) గరిష్ఠంగా 5- 5.2 శాతం నమోదయ్యే ప్రమాదం లేకపోలేదు. అధిక ద్రవ్యోల్బణం రుణగ్రహీతల కొనుగోలు శక్తిని హరిస్తుంది. వారి నికరఆదాయం తగ్గిపోతుంది. డిపాజిటర్ల జీవన వ్యయం పెరుగుతుంది. తద్వారా వారిలో పొదుపు చేసే సామర్థ్యం క్షీణిస్తుంది. ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటే వడ్డీరేట్లను ఆర్బీఐ తగ్గించలేదు. అటువంటి పరిస్థితుల్లో వినియోగదార్లకు జారీ చేసే రుణాలపై వడ్డీరేట్లు తగ్గే అవకాశం తక్కువ.

4) రూపాయి బలహీనత

డాలరుతో పోల్చితే రూపాయి విలువ క్షీణించటం ఎంతో ఆందోళనకరమైన పరిణామం. రూపాయి మారకం విలువ ఇటీవల 96కు పతనం అయిన విషయం విదితమే. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం మీద చూస్తే సగటున 94.28 విలువ నమోదు కావచ్చని అంచనా. దీనివల్ల దిగుమతి వ్యయాలు గణనీయంగాపెరుగుతాయి. ఎలక్ట్రానిక్స్, వంట నూనెలు, ఎరువులు/ రసాయనాలకు అవసరమైన ముడిపదార్థాలు దిగుమతి చేసుకోవటానికి అధిక మొత్తాలు వెచ్చించాల్సి వస్తుంది. ఈ విభాగాల్లోని వ్యాపార సంస్థలకు ఖర్చులు పెరిగి లాభాలు తగ్గిపోతాయి.

5) ఎల్ నినో ముప్పు

సముద్ర ఉపరితలం బాగా వేడెక్కి అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొనటాన్ని ఎల్ నినో ముప్పు అని వ్యవహరిస్తారు. దీనివల్ల వర్షపాతం తగ్గి పంటల దిగుబడులపై విపరీతమైన ప్రభావం పడుతుంది. కరువు పరిస్థితులు నెలకొనే అవకాశం కూడా లేకపోలేదు. ప్రస్తుత సీజన్లో ఎల్‌నినో ముప్పు వేగంగా విస్తరిస్తోందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు. దీనివల్ల మనదేశంలో ఏటా నమోదయ్యే సాధారణ వర్షపాతంలో ఈసారి 92 శాతం వర్షపాతం మాత్రమే నమోదవుతుందని అంచనా. తత్ఫలితంగా వ్యవసాయ రంగంలో వృద్ధి 2.1 శాతానికి పరిమితం అయిపోతుంది. ఒక వేళ ఎల్ నినో ప్రభావం ఇంకా అధికంగా ఉంటే వర్షపాతం 92 శాతం కంటే తగ్గే ప్రమాదం ఉంది. అదే జరిగితే వ్యవసాయ ఉత్పత్తి ఇంకా క్షీణిస్తుంది. మనదేశంలో ఇప్పటికీ 45 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్న విషయాన్ని విస్మరించరాదు. గ్రామీణ ఆదాయాలు తగ్గిపోతే బ్యాంకులకు డిపాజిట్లు తగ్గుతాయి. వ్యవసాయ రుణ వసూళ్లు మందగిస్తాయి.

6) ప్రభుత్వ మూలధన వ్యయంపై ఒత్తిడి

ఆర్థికాభివృద్ధికి మూలధన పెట్టుబడులు ఎంతో ముఖ్యం. ఇందులోనూ ప్రభుత్వ పెట్టుబడుల ప్రాధాన్యం విస్మరించలేని అంశం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం చేపట్టే పెద్ద ప్రాజెక్టులను రెండేళ్ల పాటు వాయిదా వేయాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసింది. ప్రభుత్వ మూలధన వ్యయంలో 10 శాతం కోత పడితే అది, నిర్మాణ రంగం, మౌలిక సదుపాయాల కల్పన, సిమెంటు, స్టీలు రంగాలపై ఆధారపడి ఉన్న వ్యాపారాలను దెబ్బతీస్తుంది.

7) బాండ్లపై ప్రతిఫలం, వడ్డీ రేట్లు.

ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 10 ఏళ్ల కాలపరిమితి కల ప్రభుత్వ సెక్యూరిటీల (జి-సెక్) పై ప్రతిఫలం (ఈల్డ్) 7 శాతం ఉంటుందని అంచనా. ద్వితీయార్థంలో ద్రవ్యోల్బణం పెరిగితే ఈల్డ్ మరో 30 బేసిస్ పాయింట్లు పెరగవచ్చు. దీనివల్ల బ్యాంకుల పెట్టుబడులపై రాబడి క్షీణిస్తుంది. నిధుల వ్యయం (కాస్ట్ ఆఫ్ ఫండ్స్) పెరిగిపోతుంది.

రెండవ భాగం: డిపాజిట్ల సేకరణపై ప్రభావం

అధిక ద్రవ్యోల్బణం వల్ల డిపాజిటర్లు తక్కువ వడ్డీ లభించే డిపాజిట్లు, పత్రాల నుంచి అధిక రాబడి వచ్చే ఇతర మార్గాల వైపు మొగ్గు చూపుతారు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇచ్చే అధిక వడ్డీలకు ఆకర్షితులవుతారు. మ్యూచువల్ ఫండ్లు, బంగారం- వెండిపై పెట్టుబడులు పెరుగుతాయి. అంతేగాక అధిక ద్రవ్యోల్బణం వల్ల ఇంటి ఖర్చులు పెరిగి పొదుపు తగ్గుతుంది.

1) బ్యాంకు ఉద్యోగులు గమనించాల్సిన అంశాలు:

ఆకర్షణీయమైన వడ్డీరేట్లు: ద్రవ్యోల్బణం 4.4 శాతం ఉన్నప్పుడు సేవింగ్స్ ఖాతాలపై 4- 5 శాతం వడ్డీ ఇస్తే డిపాజిటర్లకు కలిగే లాభం సున్నా. అందువల్ల సేవింగ్స్ ఖాతాలతో పాటు టర్మ్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీరేట్లను ఆకర్షణీయంగా మార్చేందుకు మార్గాలు వెతకాలి.

2) గ్రామీణ డిపాజిట్లపై ఒత్తిడి: ఎల్‌నినో వల్ల పంటలు దెబ్బతింటే జూన్- సెప్టెంబరు 2026 వర్షాకాలంలో, తర్వాత కోతల తర్వాత రైతులు తమ బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు అధికంగా వెనక్కి తీసుకునే (విత్‌డ్రా చేయటం) అవకాశం ఉంటుంది. దానికి బ్యాంకులు ముందుగానే సిద్ధపడి తగిన ప్రత్యామ్నాయ వ్యూహాలు రచించాలి.

3) ఎంఎస్ఎంఈ డిపాజిట్లు: చిన్న వ్యాపారస్తుల కరెంటు మరియు సేవింగ్స్ ఖాతాల నిల్వల్లో హెచ్చుతగ్గులు అధికంగా ఉండే అవకాశం లేకపోలేదు.

మీరు ఏంచేయాలి?

ఇటువంటి పరిస్థితుల్లో బ్యాంకు ఉద్యోగుల క్రియాశీలత ఎంతో ముఖ్యం. టర్మ్ డిపాజిట్ల గడువు (మెచ్యూరిటీ టైమ్) ను సమీక్షించాలి. ఖాతాదార్లు 1- 2 సంవత్సరాల కాలపరిమితి కల డిపాజిట్లపై అధికంగా ఆసక్తి చూపించటానికి అవకాశం ఉంది. కాబట్టి అటువంటి డిపాజిట్లపై సహకార బ్యాంకులు అధిక వడ్డీ ఇవ్వాలి. డిపాజిట్లు గడువు ముగిసే లోపే సంబంధిత ఖాతాదార్లను సంప్రదించి ఆ డిపాజిట్లు వేరే బ్యాంకులకు వెళ్లకుండా చూసుకోవాలి. ఖరీఫ్ సీజన్ కంటే ముందే గ్రామీణ ప్రాంతాల్లో డిపాజిట్ల సేకరణ డ్రైవ్లను చేపట్టాలి.

మూడవ భాగం: రుణాల మంజూరుపై ప్రభావం

ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకులు రుణాల జారీని పూర్తిగా నిలిపి వేయాల్సిన అవసరం లేదు. కానీ ఇచ్చే ప్రతి అప్పునూ ఎంతో జాగ్రత్తగా, విశ్లేషణాత్మకంగా పరిశీలించాలి. మొండి బాకీల సమస్య ఎదురుకాకుండా చూడాలి.

1) ఇంధనంపై ఆధారపడిన వ్యాపార సంస్థలకు ఇచ్చిన అప్పుల పరిశీలన రవాణా సేవల సంస్థలు, లాజిస్టిక్స్ కంపెనీలు, ఆటో/ ట్యాక్సీ డ్రైవర్లు, డీజిల్ పంపులు వాడే రైతులకు చెందిన రుణాలు పునరుద్ధరించే సమయంలో (రెన్యువల్ చేయటం) లేదా కొత్త రుణాలు జారీ చేసేటప్పుడు పాత లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుత ఇంధన ధరల ప్రకారం వారికి ఉన్న అప్పు తీర్చే సామర్థ్యాన్ని తిరిగి లెక్కించాలి. డీజిల్ ధర లీటరుకు రూ.10-15 పెరిగితే ఆయా సంస్థలు తట్టుకోగలవా అనే పరిశీలన (స్ట్రెస్ టెస్ట్) చేయటం తప్పనిసరి.

2) వ్యవసాయ రుణాలు - ఎల్ నినో ప్రభావం

కొత్తగా వ్యవసాయ రుణాలు జారీ చేసే సమయంలో గమనించాల్సి అంశాలు- వర్షాధార పంటలకు (ఖరీఫ్లో వేసే తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజలు) అధిక రిస్కు ఉంటుంది.

బోరు బావులు, కాలువల వంటి ఖచ్చితమైన నీటి పారుదల సౌకర్యం ఉన్న రైతులకు రిస్క్ తక్కువ. అధిక మొత్తంలో ఇచ్చే వ్యవసాయ రుణాల మంజూరు పత్రాల్లో ఎల్ నినో రిస్కు నిర్వహణ (రిస్క్ మేనేజ్మెంట్) అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించాలి.

3) ఆభరణాల తనఖా రుణాలు (గోల్డ్ లోన్ పోర్ట్ఫోలియో)

రిస్కు తక్కువని, సులువుగా జారీ చేసే అవకాశం ఉందనే ఆలోచనతో సహకార బ్యాంకులు ఆభరణాల తనఖా రుణాలు అధికంగా జారీ చేస్తుంటాయి. గత కొంతకాలంగా బంగారం ధర అనూహ్యంగా పెరిగింది. బంగారం దిగుమతులను కట్టడి చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని 15 శాతం పెంచింది. మరోపక్క బంగారం ధరల్లో ఎంతో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో బంగారం రుణాలపై రిస్కు పెరిగిపోతోంది. అందువల్ల ఎల్టీవి (ఎల్టీవి- లోన్ టు వాల్యూ) నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. గడువు ముగిసిన ఆభరణాల రుణాల ఖాతాల వేలాన్ని ఎటువంటి జాప్యం లేకుండా సత్వరం నిర్వహించాలి. తద్వారా బ్యాంకు నష్ట పోకుండా చూసుకోవాలి.

4) ఎంఎస్ఎంఈ, చిన్న వ్యాపార రుణాలు

ఇటీవల ఇ సి ఎల్ జి ఎస్ 5.0 స్కీము అందుబాటులోకి వచ్చింది. ఇది ఎంఎస్ఎంఈ లకు 100 శాతం గ్యారెంటీ కవరేజీ ఇస్తుంది. రుణాల పోర్ట్ఫోలియోను పెంచుకోవటానికి ఇది మంచి అవకాశం అయినప్పటికీ ఈ స్కీము వచ్చిందంటేనే ఆ రంగంలో ఒత్తిడి ఉందని అర్థం. కేవలం గ్యారెంటీ ఉందనే కారణంగా రుణాల జారీ ప్రమాణాలకు తగ్గించవద్దు. వ్యాపారం లాభసాటిగా ఉన్నదీ, లేనిదీ గమనించిన తర్వాతే అప్పు మంజూరు చేయాలి.

నాల్గవ భాగం : రుణాల నిర్వహణ, వసూళ్లు

ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు- ప్రతి నెలా గమనించాల్సిన అంశాలు ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ నివేదిక స్థూల ఆర్థిక వాతావరణాన్ని ఎంతో స్పష్టంగా వివరించింది. దీన్ని పరిగణనలోకి తీసుకొని బ్రాంచి స్థాయిలో రుణాలను పర్యవేక్షించే యంత్రాంగం (క్రెడిట్ మానిటరింగ్ స్టాఫ్) కొన్ని అంశాలను నిశితంగా పరిశీలిస్తూ ఉండాలి. ఈ అంశాలు అందించే సంకేతాలను గమనిస్తే వివిధ రంగాల్లో ఉన్న ఒత్తిడి తెలిసిపోతుంది.

1) ఇంధన ధరల పెంపు లేదా తగ్గింపు: ప్రస్తుత పరిస్థితుల్లో ఇంధన ధరలు దిగిరావటం అనేది జరగదు. పైగా ధర పెంపునకే అవకాశం ఉంది. ఈ ధరల వ్యవహారాన్ని పరిశీలిస్తూ ఉండాలి. ధర పెరిగితే దాని ప్రభావం, రవాణా- లాజిస్టిక్ రంగాలకు జారీ చేసిన రుణాల్లో చెల్లింపులు ఎలా ఉన్నదీ పరిశీలించాలి. ఆయా సంస్థల రుణ చెల్లింపు సామర్థ్యాన్ని సమీక్షించాలి. ఒక లీటరు పెట్రోలు లేదా డీజిల్ ధర రూ.4- 5 పెరిగితే ఏముందిలే.. అనుకోవటం తప్పు. రెండు మూడు దఫాలుగా ధరలు పెరిగిన పక్షంలో వివిధ సంస్థలకు వ్యయాలు పెరిగిపోతాయి.

2) రుతుపవనాల పురోగతి నివేదికలు: వాతావరణ శాఖ, కొన్ని స్వతంత్ర సంస్థలు జారీ చేసే రుతు పవనాల స్థితిగతుల నివేదికలను గమనిస్తూ ఉండాలి. ముఖ్యంగా 2026 జూన్-సెప్టెంబరు మధ్య కాలంలో భారత వాతావరణ శాఖ (ఐఎండి) నుంచి వచ్చే వారం - వారం వర్షపాత నివేదికలను పరిగణనలోకి తీసుకోవాలి. జులై చివరి నాటికి ఏ జిల్లాలో అయినా మొత్తం వర్షపాతం (క్యుములేటివ్) సాధారణ స్థాయి కంటే 20 శాతం తక్కువగా ఉంటే ఆ జిల్లాలోని వ్యవసాయ రుణ గ్రహీతల ఖాతాల్లో తిరిగి చెల్లింపులపై ప్రభావం పడుతుంది. అందువల్ల ఆయా ఖాతాలను క్రమం తప్పకుండా పరిశీలించాలి. ముందుగానే రుణగ్రహీతలను సంప్రదించటం, పంటల స్థితిగతులను పరిశీలించటం, దిగుబడి అంచనా వేయటం తప్పనిసరి.

3) టోకు ధరల ద్రవ్యోల్బణం తీరుతెన్నులు: నెలవారీ టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యూపిఐ), ఎంఎస్ఎంఈ- ఉత్పాదక రంగ సంస్థలకు చెందిన రుణగ్రహీతల ముడిసరుకు ఖర్చుల తీరుతెన్నులను నేరుగా సూచించే ప్రధాన సూచిక. డబ్ల్యూపిఐ వరుసగా రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు 7 శాతం కంటే ఎక్కువగా కొనసాగితే, అది ఆయా రంగాలకు చెందిన పరిశ్రమలకు నిర్వహణ మూలధనంపై ఒత్తిడి తీసుకువస్తుంది. దీన్ని ఒక ప్రధాన హెచ్చరికగా గుర్తించాలి.

4) ఆర్బిఐ పరపతి విధానం: భారత రిజర్వు బ్యాంకు (ఆర్బిఐ) తీసుకునే పరపతి విధానాలు ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులకు ప్రధాన సంకేతం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్బిఐ కీలక వడ్డీరేట్లను పెంచితే అది చలన వడ్డీ రేట్లపై (ఫ్లోటింగ్ రేట్) రుణాలు తీసుకున్న వారిపై భారాన్ని పెంచుతుంది. దీని కోసం రూ.25 లక్షలకు పైబడిన రుణగ్రహీతల జాబితాను సిద్ధం చేసుకోవాలి. వడ్డీ రేట్లు 25 బేసిస్

పాయింట్లు, 50 బేసిస్ పాయింట్లు పెరిగితే రుణగ్రహీతలపై పడే ప్రభావాన్ని అంచనా వేసి ప్రత్యామ్నాయ వ్యూహాలను సిద్ధం చేసుకోవాలి.

రూపాయి మారకం విలువ: డాలర్తో రూపాయి మారకం విలువ రూ.96 కంటే ఎక్కువగా పడిపోతే దిగుమతులపై ఆధారపడిన రుణగ్రహీతలకు నిర్వహణ మూలధన కొరత ఎదురవుతుంది. అందువల్ల ఈ అంశాన్ని జాగ్రత్తగా విశ్లేషించాలి. ఎస్ఎంఏ ఖాతా నిర్వహణ- ఎంతో ముఖ్యమైన సాధనం: ఆర్థిక స్థితిగతులు దిగజారుతున్నప్పుడు ఒక రుణ ఖాతా మొండి బాకీ (ఎన్పీఏ) గా మారుతుందా లేక తిరిగి వసూలు అవుతుందా.. అనేది పూర్తిగా ఎస్ఎంఏ (స్పెషల్ మెన్షన్ అకౌంట్) నిర్వహణ నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ రేటింగ్ సంస్థల అంచనాల ప్రకారం ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ, వ్యవసాయ రంగంపై వాతావరణ పరిస్థితుల ప్రభావం కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో రెండు, మూడు త్రైమాసికాల్లో ఎస్ఎంఏ-1, ఎస్ఎంఏ-2 ఖాతాలు పెరిగే అవకాశం ఉంది. అందువల్ల ఎటువంటి జాప్యం లేకుండా ఎస్ఎంఏ ఖాతాదార్లను ముందుగానే సంప్రదించాలి. ఏదైనా రుణ ఖాతా ఎన్పీఏ అయ్యేదాకా ఎదురుచూడటం సరికాదు. ఎస్ఎంఏ రుణ ఖాతాదార్లతో ముందుగానే మాట్లాడి వారిపై ఉన్న ఆర్థిక ఒత్తిడి తాత్కాలికమైనదా లేదా దీర్ఘకాలం పాటు కొనసాగే పరిస్థితి ఉందా.. అనేది గుర్తించాలి. ఒక నెల పంట సరిగా లేకపోవటం, పెద్ద కస్టమర్ నుంచి చెల్లింపులు ఆలస్యం కావటం... వంటి అంశాలను పరిశీలించాలి. వ్యాపార నిర్వహణ, వ్యూహాల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా, లాభదాయకత క్షీణిస్తోందా.. ఖర్చులు పెరిగి పోతున్నాయా - అనేవి ముఖ్యంగా గమనించాల్సి అంశాలు. తాత్కాలిక సమస్య అయితే రుణాల పునర్ వ్యవస్థీకరణకు అవకాశం ఉంటుంది. చెల్లింపు కాలపరిమితిని (రీపేమెంట్ షెడ్యూల్) పొడిగించవచ్చు. సమస్య తీవ్రమైనది, ఎక్కువ కాలం కొనసాగేదీ అయితే హామీ ఇచ్చిన ఆస్తి (కొలేటరల్) విలువ తగ్గక ముందే వేగంగా చట్టపరమైన రికవరీ చర్యలు తీసుకోవాలి.

రుణ వసూళ్ల ప్రక్రియలో వేగం చాలా ముఖ్యం ద్రవ్యోల్బణం, ఖర్చులు పెరుగుతున్న పరిస్థితుల్లో కొలేటరల్ ఆస్తుల వాస్తవ విలువ పెరుగుతుందని చెప్పలేం. బంగారం ధరలో హెచ్చుతగ్గులు ఉంటాయి. గ్రామీణ ఆదాయాలపై ఒత్తిడి పెరిగితే చిన్న పట్టణాల్లో రియల్ ఎస్టేట్ విలువలు తగ్గవచ్చు లేదా స్థిరంగా ఉండిపోతాయి. అందువల్ల ఎన్పీఏ ఖాతాలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా జాప్యం చేయటం ఎంత మాత్రం సరికాదు. దానివల్ల బ్యాంకుల రుణ ఆస్తులు క్షీణిస్తాయి. కాబట్టి సర్ఫేసీ చట్టం ప్రకారం డీఆర్టీ ద్వారా లేదా సివిల్ కేసుల ద్వారా రుణాల రికవరీ ప్రక్రియను వేగవంతం చేయాలి. న్యాయస్థానాల్లో వేసిన రుణ రికవరీ కేసులు త్వరగా తేలి అనుకూలమైన తీర్పులు వచ్చే విధంగా బ్యాంకుల న్యాయవాదులపై ఒత్తిడి తీసుకురావాలి. రిజర్వు ధర వద్ద అమ్ముడు కాని ఆస్తుల రిజర్వు ధరలను సమీక్షించాలి. అధిక ధర రాకపోయినా వాస్తవిక ధర వద్ద కొలేటరల్ ఆస్తులు విక్రయించగలిగితే బ్యాంకులకు రుణ వసూళ్లు పెరిగి మొండి బాకీల ఒత్తిడి తగ్గుతుంది.

ఐదవ భాగం: 2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రతి సహకార బ్యాంకు ఉద్యోగి తప్పనిసరిగా తెలుసుకోవలసిన ఐదు ముఖ్యమైన అంశాలు.

1) ఇంధన వ్యయాలు, ఆహార ఖర్చులు పెరగటం వల్ల గ్రామీణ ఆదాయాలు తగ్గి రుణగ్రహీతల నగదు ప్రవాహం తగ్గిపోతుంది. గత సమాచారం ఆధారంగా కాకుండా భవిష్యత్తులో పెరిగే ఖర్చుల అంచనాల ప్రకారం రుణగ్రహీతల తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని సమీక్షించాలి. గత అంచనాల ప్రకారం రుణాన్ని పునర్వ్యవస్థీకరించ వద్దు.

2) ఎల్ నినో ముప్పు పొంచి ఉంది. అంతేగాక తీవ్రంగాఉంటుందని స్పష్టమవుతోంది. అందువల్ల 2026 జూన్- సెప్టెంబరు వరకూ వ్యవసాయ రుణాల పోర్ట్ఫోలియోను మరింత నిశితంగా, తరచుగా పర్యవేక్షించాలి. రుతుపవనాలు రాష్ట్ర స్థాయిలో సాధారణంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ, జిల్లాల స్థాయిలో వర్షాలు తగ్గిపోవచ్చు. ఇది రుణగ్రహీతల చెల్లింపు సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది.

3) డిపాజిట్ల రేట్లు పెరగాలి. లేనిపక్షంలో డిపాజిటర్లను ఆకర్షించటం కష్టం. ద్రవ్యోల్బణం పెరుగుతున్న పరిస్థితుల్లో ఇతర ఆకర్షణీయమైన పెట్టుబడి మార్గాల వైపు నిధులు వెళ్లిపోతాయి. ఖాతాదార్లతో ఉన్న సంబంధాలను ఉపయోగించుకొని, ఆకర్షణీయ మైన వడ్డీ రేట్లు ఇచ్చి అధికంగా డిపాజిట్లను సేకరించటానికి సహకార బ్యాంకులు కృషి చేయాలి.

4) ఇసిఎల్జిఎస్ 5.0 పథకం ఒక అవకాశం. అదే సమయంలో ఒక హెచ్చరిక కూడా. తాత్కాలికంగా ఒత్తిడిలో ఉన్న వాస్తవబద్ధమైన, లాభదాయకమైన రుణగ్రహీతలకు మద్దతు ఇవ్వటానికి ఈ పథకాన్ని ఉపయోగించాలి. పూర్తిగా కోలుకోలేని స్థితిలో ఉన్న ఖాతాలను నిలబెట్టటానికి దీన్ని ఉపయోగించవద్దు. గ్యారెంటీ కవర్ అనే తుది నష్టాన్ని పూర్తిగా తొలగించదు. కేవలం కొంతకాలం వాయిదా వేస్తుంది. అంతే.

5) రుణాల రికవరీ ఎంతో సమయంతో కూడుకున్న ప్రక్రియ. మొండి బాకీల పరిష్కారంలో ఒక నెల ఆలస్యం అయినా కొలేటర్ ఆస్తి వాస్తవ విలువ తగ్గిపోతుంది. రుణగ్రహీతల చెల్లింపు సామర్థ్యం క్షీణిస్తుంది. అందువల్ల రుణాల రికవరీ ప్రక్రియల్లో వేగాన్ని ప్రదర్శించాలి. తద్వారా వివేకవంతమైన ఆస్తి నిర్వహణ (ప్రూడెంట్ అస్సెట్ మేనేజ్మెంట్) విధానాలను అనుసరించినట్లు అవుతుంది.

ముగింపు: అనిశ్చిత సమయాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాల నిర్వహణ ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ 2026-27 ఆర్థిక సంవత్సరం అంచనాల ప్రకారం జీడీపీ వృద్ధి 6.7 శాతం ఉంటుంది. కానీ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, రూపాయి బలహీనత, తక్కువ వర్షపాతం, పరిమితమైన నిధుల లభ్యత ఇబ్బంది పెడతాయి. ఇది పెద్ద సంక్షోభం కాకపోవచ్చు. కానీ రుణగ్రహీతలు, డిపాజిటర్లకు, బ్యాంకింగ్ సంస్థలకు బలమైన సవాళ్లు ఎదురవుతాయి. ఈ నేపథ్యంలో సహకార బ్యాంకులు తమకు ఉన్న సామాజిక సంబంధాలను, నమ్మకమైన ఖాతాదార్లను, సభ్యుల మద్దతును కూడగట్టి సవాళ్లను ఎదుర్కొనాలి. సమాజంలోని కొన్ని ప్రత్యేకతమైన వర్గాలకు సేవచేసే సత్తా సహకార బ్యాంకులకు ఉంటుంది. దాన్ని ముందస్తు ప్రణాళికతో, విశ్లేషణాత్మకంగా నిర్వహించాలి. స్థూల ఆర్థిక వాతావరణం దానంతట అది సర్దుకొని మళ్లీ సాధారణంగా మారదు. దానికి కొంత సమయం పడుతుంది. ప్రభుత్వ పరంగా ఎన్నో దిద్దుబాటు చర్యలు తీసుకోవటం కూడా అవసరం. అందువల్ల అప్పటి వరకూ సంకేతాలను అర్థం చేసుకొని, వాటిని అధిగమించే వ్యూహాలపై దృష్టి సారించాలి. సవాళ్లను సంస్థకు లభించిన అవకాశాలుగా మార్చుకోవాలి. ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ అంచనాల నివేదికను సరిగా అర్థం చేసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ రంగానికి ఎదురయ్యే సవాళ్లకు దీటుగా మిమ్మల్ని మీరు సన్నద్ధం చేసుకున్నట్లు అవుతుంది.

గమనిక: ఈ వ్యాసాన్ని బ్యాంకు ఉద్యోగుల అంతర్గత చైతన్యం, అవగాహన, వృత్తి నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో రూపొందించటమైనది. ఇందులోని సమాచారం, గణాంకాలకు 19 మే 2026 నాటి ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ నివేదిక ఆధారం.

సహకార అర్బన్ బ్యాంకింగ్‌లో వీసీబీ సరికొత్త రికార్డుతో అగ్రస్థానం

శ్రీ జే వి సత్యనారాయణమూర్తి, ఛైర్మన్

దేశంలోని సహకార అర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు సరికొత్త రికార్డు నమోదు చేయడం సభ్యులుగా మనందరికీ గర్వకారణం. దేశంలోని మొత్తం 1,457 సహకార అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించి 2026 మార్చి నాటి గణాంకాల ఆధారంగా మూలధనంలో మన బ్యాంకు రూ.416.25 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఏ సంస్థకైనా మూలధనం అత్యంత కీలకం, సహకార రంగంలో ఇది ఎంతో ప్రాధాన్యత. 1916వ సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీన విశాఖపట్నం కేంద్రంగా సింగిల్ యూనిట్ బ్యాంకుగా కార్యకలాపాలు ప్రారంభించి 111 ఏళ్ళ ప్రస్థానంలో నేడు 1,17,884 మంది సభ్యులతో ఈ ఘనత సాధించింది. అవుట్ లుక్ ఆన్ అర్బన్ బ్యాంక్స్ పేరుతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) విడుదల చేసే నివేదిక ప్రకారం దేశంలోని సహకార అర్బన్ బ్యాంకుల్లో డిపాజిట్లు, రుణాల మంజూరు, నికరలాభం తదితర 14 అంశాల్లో మొదటి 15 బ్యాంకుల్లో ఒకటిగా నిలవడం గర్వకారణం. దేశంలో గుజరాత్, మహారాష్ట్ర మినహా అతిపెద్ద సహకార అర్బన్ బ్యాంకుగా గుర్తింపు సాధించిన మన విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు పట్ల సభ్యులు ఉంచిన నమ్మకానికి అత్యధిక మూలధనం రికార్డు ఒక నిదర్శనం. సహకారసూత్రాలను త్రికరణశుద్ధితో ప్రజాస్వామ్య యుతంగా అమలు చేస్తున్న విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చరిత్రలో గత 43 ఏళ్ళలో సాధించిన ప్రగతి సహకార రంగం బలోపేతానికి మార్గంగా కనిపిస్తోంది. 1983వ సంవత్సరంలో శ్రీ మానం ఆంజనేయులు గారు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గం ఛైర్మన్ బాధ్యతలు చేపట్టే నాటికి కోటి రూపాయల లావాదేవీలతో కొనసాగేది. ఆ తర్వాత నాలుగు దశాబ్దాలపాటు ఛైర్మన్‌గా, ఛైర్మన్ ఎమిరిటీస్‌గా అర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థలో పాలకవర్గం వ్యూహాత్మక అడుగులతో బ్యాంకును ప్రగతిబాట పట్టించడంతోపాటు నేటికీ మన బ్యాంకు మార్గదర్శిగా సేవలు అందించడం సంతోషదాయకం. ఆయనతోపాటు డైరెక్టర్‌గా, ఈడీగా పనిచేసిన శ్రీ చలసాని రాఘవేంద్రరావు గారు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి పాలకవర్గం సమిష్టి కృషితో బ్యాంకును ఉన్నతస్థాయికి చేర్చడంలో చేసిన కృషి ప్రత్యేకం. మన బ్యాంకునకు సెంట్రల్ కోఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది జూలైలో నిర్వహించిన ఎన్నికల్లో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సహకార స్ఫూర్తిని చాటుతోంది.

ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం, ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచ మానవాళిపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇరాన్ వ్యూహాత్మక ఎదురుదాడితోపాటు ప్రపంచ చమురు రవాణాలో 20 శాతం వాటా ఉన్న హార్ముజ్ జలసంధిని మూసివేయడం, అమెరికా, ఇజ్రాయల్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేయడం, గల్ఫ్ దేశాలలోని వ్యూహాత్మక ఇంధన వనరులపై దాడుల కారణంగా చమురు ధరలు భారీగా పెరిగిపోయాయి. ఈ పరిణామాలు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ తరుణంలోనూ మన బ్యాంకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన ఫలితాలను సాధించం సంతోషకరం. మొత్తం రూ.4,594.97 కోట్ల మేర డిపాజిట్లు, రూ.3,877.42 కోట్ల మేర రుణాల మంజూరుతో మొత్తం టర్నోవర్ రూ.8,472.39

కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.681 కోట్ల మేర ఆర్థిక లావాదేవీల పెరుగుదల నమోదు చేయడం మంచి పరిణామం. అయితే బంగారం వంటి స్వల్పకాలిక రుణాల మంజూరులో ఈ ప్రగతి సాధించినప్పటికీ దీర్ఘకాలిక రుణాల మంజూరులో వెనుకబడుతున్నాము. దీనిని అధిగమించటానికి మరింత కృషి చేయాలి. గత 43 ఏళ్ళుగా కోవిడ్‌లో ఒక ఆర్థిక సంవత్సరం (2019-20) మినహా క్రమం తప్పకుండా సభ్యులకు 10 నుంచి 42 శాతం వరకు డివిడెండ్ పంపిణీ చేస్తుండటం మన బ్యాంక్ ప్రత్యేకత. ఐక్యరాజ్యసమితి 13 ఏళ్ళ కాలంలో రెండవసారి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించడంతో సహకారస్ఫూర్తితో మన బ్యాంకు సభ్యుల కోసం అమలు చేసిన ప్రత్యేక రుణపథకం 'సహకార వృద్ధి లోన్' ఎన్నో కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటును కలిగించింది. అతితక్కువ వడ్డీ 8.5 శాతంతో ఒక్కొక్కరికి రూ.2 లక్షలలోపు చొప్పున రూ.100 కోట్లు ఇవ్వాలని మనం లక్ష్యంగా పెట్టుకుంటే 2026 జనవరి నాటికి 6,060 మంది రూ.105.26 కోట్ల మేర రుణాలు పొందడం సహకార చైతన్యాన్ని చాటుతోంది. మన బ్యాంకు ప్రస్తుతం 16 సొంత భవనాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కొత్తగాజువాక, విజయవాడ భవనాల నిర్మాణాలు కూడా పూర్తయితే వాటి సంఖ్య 18కి చేరుతాయి. తెలుగు రాష్ట్రాల్లో ఏ సహకార అర్బన్ బ్యాంకునకు లేని విధంగా మన బ్యాంకు 25 శాతం బ్రాంచ్‌ల కార్యకలాపాలు సొంత భవనాల నుంచే కొనసాగనున్నాయి. మన పెద్దలు సింగిల్ యూనిట్‌తో మనకు విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకును అప్పగిస్తే నాలుగు దశాబ్దాల్లో సభ్యుల భాగస్వామ్యంతో ఇన్ని సొంత భవనాలను సమకూర్చుకోవడం భావితరాలకు మనం అందించే సహకారంగా భావించవచ్చు.

ఈ ఏడాది మరో 8 కొత్త బ్రాంచిలతో విస్తరణ : గడిచిన ఆర్థిక సంత్సరంలో మనం నూజివీడు, తెనాలి, అమలాపురం, హైదరాబాద్‌లోని హయత్‌నగర్, విశాఖ నగరంలోని ఎండాడలో 5 కొత్త బ్రాంచిలను ప్రారంభించుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో మొత్తం బ్రాంచిల సంఖ్య 60కి చేరింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) నుండి ఎటువంటి ముందస్తు అనుమతితో సంబంధం లేకుండానే మన బ్రాంచిల సంఖ్యలో 10 శాతం లేక గరిష్టంగా 5 బ్రాంచిలను ప్రారంభించుకునే నిబంధనలను ఉపయోగించుకుని నూతన బ్రాంచిలను ప్రారంభించుకున్నాం. 2025 డిసెంబరులో ఆర్బీఐ అర్బన్ బ్యాంకుల విస్తరణకు సానుకూలమైన ఆదేశాలు జారీ చేసింది. ఎలిజిబిలిటీ క్రయిటీరియా ఫర్ బిజినెస్ ఆథరైజేషన్(ఈసీబీఏ) పేరుతో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం మనకున్న బ్రాంచిల సంఖ్యలో 15 శాతం లేక గరిష్టంగా 10 కొత్త బ్రాంచిలు ప్రారంభించుకునే అనుమతి ఇవ్వడం శుభపరిణామం. మనకు ప్రస్తుతం 60 బ్రాంచిలు ఉన్నందున 15 శాతం చొప్పున మరో 9 కొత్త బ్రాంచిలు ప్రారంభించుకునే వెసులుబాటు వచ్చింది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన బ్యాంకు బ్రాంచిలు లేని కొత్త జిల్లాలైన నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, మార్కాపురంలో ఒక్కో బ్రాంచ్ చొప్పున, విశాఖ నగరంలో మరో బ్రాంచి, రాష్ట్ర రాజధాని ప్రాంతంలోని నందిగామ (లేక) జగ్గయ్యపేటలో ఒక బ్రాంచి, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, వరంగల్‌లో ఒక్కో బ్రాంచి చొప్పున విస్తరణకు వెళ్ళాలని పాలకవర్గం భావిస్తోంది.

మూడు సహకార బ్యాంకు విలీన ప్రతిపాదన

సహకార అర్బన్ బ్యాంకింగ్ రంగంలో నాన్ షెడ్యూల్డ్ సహకార అర్బన్ బ్యాంకుల్లో అతిపెద్దదిగా ఉన్న మన విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు గతంలో వివిధ కారణాలతో నష్టాల్లో చిక్కుకున్న బొబ్బిలి అర్బన్ బ్యాంకును(2007)లోను, రామచంద్రపురం అర్బన్ బ్యాంకును 2009లోను, ఒంగోలు అర్బన్ బ్యాంకును 2011లోను, ఇదే ఏడాది నష్టాలు లేకున్నా నిర్వహణపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తిరుపతిలోని బాలాజీ కోఆపరేటివ్ బ్యాంకును మనం విలీనం చేసుకున్నాం. అప్పట్లో మరో మూడు బ్యాంకుల నుంచి విలీన ప్రతిపాదనలు వచ్చినా వివిధ కారణాలతో మన పాలకవర్గం తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ కారణాలతో నిర్వహణ కష్టంగా మారిందన్న ఆలోచనలతో మూడు సహకార అర్బన్ బ్యాంకులు వారి సభ్యులు, డిపాజిటర్ల రక్షణ దృష్ట్యా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకులో విలీనం చేసుకోవాలన్న ఆయా పాలకవర్గాల నుంచి వచ్చిన ప్రతిపాదనలతో మన బోర్డు చర్చించి చర్యలు చేపట్టింది. విజయవాడలోని శ్రీ స్వశక్తి మర్కంటైల్ కోఆపరేటివ్ బ్యాంక్, గుంటూరు మహిళా కోఆపరేటివ్ బ్యాంకులు మన బ్యాంకులో విలీనం కావాలని కోరుకుంటున్నట్లు తీర్మానాలు కూడా పంపాయి. ఆయా బ్యాంకులను మన అధికారుల బృందాలు పరిశీలించి ప్రాథమిక నివేదికలు తయారు చేశాయి. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు కోఆపరేటివ్ బ్యాంకు విలీన ప్రక్రియపై చర్యలు కొనసాగుతున్నాయి. కొత్త బ్రాంచిల స్థాపన, ఈ మూడు బ్యాంకుల విలీన ప్రక్రియ సజావుగా సాగితే భవిష్యత్‌లో మరికొన్ని ప్రాంతాల ప్రజలకు మన బ్యాంకు ద్వారా సహకార సేవలు అందించే అవకాశం ఉంటుంది.

ఒక్కరి కోసం అందరూ-అందరి కోసం ప్రతి ఒక్కరూ అనే సహకార సూత్రాన్ని అచరిస్తూ బ్యాంకును ప్రగతి పథంలో నడుపుతున్న ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గం ఆలోచనలను ఉద్యోగులు క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళడంతోపాటు ప్రతి సభ్యుడు మరో కొత్త సభ్యుడిని మన బ్యాంకునకు పరిచయం చేయడం ద్వారా బ్యాంకు బలోపేతంలో భాగస్వాములు కావాలన్నది నా విజ్ఞప్తి.

సహకార వ్యవస్థ - చారిత్రక పరిణామ క్రమం

శ్రీ చలసాని రాఘవేంద్రరావు
వైస్-ఛైర్మన్

సహకారం ఒక జీవన విధానం. మానవ సమాజ నిర్మాణంలోనే సహకార ఆచరణ వివిధ ప్రాథమిక సమాజాలలో ఆదిమకాలం నుండే స్పష్టంగా కనిపిస్తున్నది. ఒకరికొకరం సహకరించు కోకుండా ఉండి ఉంటే నేటి మానవ సమాజ స్వరూపమే ఉండి ఉండేది కాదు. కేవలం ఇతర జంతు సమూహాలవలే ఉండిపోయేది. మానవుడు తన ఉనికిరీత్యా సంఘ జీవి. ఈ ప్రపంచంలో ఎక్కడా ఒక వ్యక్తి తనకు తానుగా మనుగడ సాగించలేడు. ఒకరిపై ఒకరు ఆధారపడడం అనివార్యం. ఇది ప్రాచీన ఆదిమ మానవునికైనా లేక ఆధునిక మానవునికైనా ఒక్కటే. ఆ క్రమంలో సహకార జీవన విధానం ద్వారానే మానవ సమాజం, వ్యక్తి అభివృద్ధి అయ్యాడు. సంతోషాన్ని దుఃఖాన్ని ఒకరితో మరొకరు పంచుకుంటారు. శ్రమరీత్యా కూడా ఒకరికి ఒకరు తోడ్పడడం నాటి ఆదిమకాలంలో ఆహార అన్వేషణ, వేటాడడం నుండి నేటి వ్యవసాయ గ్రామీణ జీవితంలోనూ మనకు స్పష్టంగా కనిపిస్తుంది. సైన్స్, సాంకేతికరంగాలు, ఆధునిక వసతులు, సమాచార, ఉత్పత్తి, సాంకేతికరంగాలు, రవాణా వంటి సమస్త మానవ సమాజ భౌతిక రంగాలన్నింటిలోనూ ఎన్ని మార్పులు చోటు చేసుకున్నా, భవిష్యత్తులో మరిన్ని మార్పులు చోటుచేసుకోనున్నా ప్రజలు ఒకరిపై ఒకరు ఆధారపడడం అనివార్యం. ఒక్క మాటలో చెప్పాలంటే సహకారమే మానవ సమాజ భౌతికశక్తి, చోదకశక్తి కూడా.

మానవ ఆచరణ నుండి పుట్టిన సహకారభావన ఆధునిక కాలంలో చట్టరూపంలోనికి మారింది. అందుకు కూడా చోదకశక్తి శ్రమ నుండి ఉద్భవించినదే. సహకార సంఘం పేరుతో ఏర్పడిన తొలి సహకార సంఘానికి రూపుదిద్దిన వారు **"నేత కార్మికులు"** కావడం యాదృచ్ఛికం కాదు. వారు తమ జీవన పరిస్థితుల నుండి తమకు జరుగుతున్న శ్రమదోపిడీ నుండి ప్రభావితులై, చైతన్యవంతులై తొలి సహకారసంఘాన్ని స్థాపించు కున్నారని చరిత్ర చెబుతున్నది. ఇంగ్లాండ్‌లోని "రాక్‌డేల్" అనే ప్రాంతంలో ఉన్న వస్త్రాలు నేసే చేనేత కార్మికులు తమకు అవసరమైన ముడి సరుకు కోసం, తయారు చేసుకున్న తమ ఉత్పత్తుల మార్కెటింగ్, రవాణాతోపాటు కార్మికుల ఆహార అవసరాలకోసం వ్యాపారులపై ఆధారపడేవారు. ఆ క్రమంలో జరుగుతున్న శ్రమ దోపిడీని గుర్తించి తమలో తామే ఆ బాధ్యతలను నిర్వర్తించుకునే లక్ష్యంతో 1844 సం॥లో అంటే 182 సంవత్సరాల క్రితం **"రాక్‌డేల్ సొసైటీ ఫర్ ఈక్విటబుల్ పయనీర్స్"** అనే పేరుతో 28 మంది చేనేత కార్మికులు కలిసి ఒక సహకార కన్జ్యూమర్స్ స్టోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఆ సంఘానికి కొన్ని నియమాలను రూపొందించుకున్నారు. వారు రూపొందించుకున్న నియమాలు యథావిధిగా కాకున్నా వాటి స్ఫూర్తి సహకార సూత్రాల రూపంలో నేటికీ కొనసాగుతున్నదంటే దాని విశిష్టతను, వారి దార్శనికతను అర్థం చేసుకోవచ్చు. ఆ విధంగా ప్రపంచంలో మానవ ఆచరణలో భాగంగా ఉన్న సహకారం ఆధునిక కాలపు సహకార సంస్థల నిర్మాణరూపం తీసుకున్నది. రాక్‌డేల్ సహకార సంస్థ పని తీరు, ఆచరణ నుండి లభించిన ఉత్తేజంతో ఇంగ్లాండ్‌తోపాటు యూరప్, అమెరికాలలో పలుచోట్ల సహకారసంస్థలను ఆయా శ్రామిక సమూహాలు నిర్మాణం చేసుకున్నాయి. వారి ఆచరణ నుండి ఉత్తేజం పొందడంతో తదుపరి కాలంలో సహకార సంస్థలు ప్రపంచమంతటా విస్తరించాయి. నేడు దాదాపు అన్ని దేశాలు ఆధునిక ప్రపంచంలో సహకారచట్టాలను కలిగి ఉన్నాయి.

ప్రారంభంలో కేవలం ఆర్థిక అవసరాలకు, పరపతి సౌకర్యం కొరకు ఏర్పడిన సహకారసంఘాలు నేడు ప్రజా జీవితంలోని అన్ని రంగాలకు విస్తరించాయి. నేడు ప్రపంచవ్యాపితంగా 30 లక్షలకుపైగా సహకార సంస్థలు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నాయి. ప్రపంచంలోని ప్రతి వందమంది ప్రజలలో 12

మంది ఏదో ఒక సహకారసంఘంలో సభ్యులుగా ఉన్నారని ప్రపంచ సహకార సూచిక నివేదిక ద్వారా తెలుస్తున్నది. ప్రపంచంలోని 300 అతిపెద్ద సహకార సంస్థల వార్షిక కార్యకలాపాలు 2146 బిలియన్ల డాలర్లు అంటే మన దేశ కరెన్సీలో చూస్తే రూ. 204 లక్షల కోట్లకు చేరుకున్నట్లు సహకార సూచిక నివేదిక ద్వారా వెల్లడయ్యింది. సహకార సంస్థలు స్థిరమైన ఆర్థికవృద్ధికి, గౌరవప్రదమైన స్థిరమైన ఉపాధికి, పని పరిస్థితుల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. ప్రపంచంలో నేడు 28 కోట్ల మంది అంటే పని చేయగలిగిన ప్రతి 100 మందిలో 10 మంది సహకారసంస్థల ద్వారానే ఉపాధి పొందుతున్నారంటే సహకార వ్యవస్థ విస్తృతిని, దాని ప్రాధాన్యతను ఊహించవచ్చును. అందువలన సహకార వ్యవస్థ నామమాత్రమైన వ్యవస్థ కాదని, అత్యంత ప్రభావశీలమైన సామాజిక స్వరూపమని గుర్తించవచ్చును. సహకార సంస్థలు కొన్ని నిర్దిష్ట సిద్ధాంతాలు, విలువలు, నైతిక అంశాల ఆధారంగా పనిచేసే ప్రజాస్వామిక సంస్థలుగా గుర్తింపును పొందాయి. సభ్యుల స్వచ్ఛంద ప్రేరణతో, భాగస్వామ్యంతో ఏర్పడి వారి నియంత్రణలో వారి చేతనే నిర్వహించబడుతూ, ఆయా సంస్థలపై వారికే అన్నిరకాల సమిష్టి అధికారాలు కల్పిస్తూ వారి వారి ఆర్థిక ఆకాంక్షలను నెరవేరుస్తూ, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితుల మెరుగుదలకు పని చేసే సాధనాలుగా పరిగణించబడుతున్నాయి.

నేడు ప్రపంచీకరణ యుగంలో కూడా ప్రపంచాన్ని వివిధ సిద్ధాంతాలు ఆయా దేశాలను, ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. ఇందుకు ఆయా దేశాల, ప్రాంతాల నిర్దిష్ట పరిస్థితులు దోహదం చేస్తుంటాయి. ప్రజలను, దేశాలను ప్రభావితం చేసే భిన్న సిద్ధాంతాల నేపథ్యంలో కూడా సహకార సిద్ధాంతాలకు, ఆచరణకు అత్యధిక ప్రాధాన్యత లభించడం నేటి వాస్తవం. పెట్టుబడిదారీ విధానాన్ని అత్యధికంగా అనుసరించే అమెరికా, యూరప్ వంటి దేశాలలోనూ బలీయమైన సహకార వ్యవస్థ కొనసాగడమే ఇందుకు నిదర్శనం. అంటే అటు పెట్టుబడిదారీ తరహా ఆర్థిక విధానాన్ని అనుసరించే దేశాలు కానీ, సోషలిస్టు తరహా ఆర్థిక విధానాన్ని అనుసరించే దేశాలుగానీ, మిశ్రమ ఆర్థిక విధానాలను పాటించే దేశాలుగానీ సహకారవ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడుతున్న నేపథ్యాన్ని గుర్తిస్తే సహకార వ్యవస్థ విశిష్టత అర్థమౌతుంది. అంటే రాజకీయ సిద్ధాంత వ్యవస్థలతో సంబంధం లేకుండానే సహకారవ్యవస్థ మనుగడ సాగిస్తున్నది. అందుకే మానవజాతి ఉన్నంతవరకు సహకారవ్యవస్థకు, ఆచరణకు, జీవన విధానానికి మరణం లేదని సహకారవేత్తలు దృఢంగా భావిస్తారు.

భారతదేశంలో సహకార వ్యవస్థ:

స్వాతంత్ర్యానికి పూర్వం దాదాపు గ్రామీణ ఆర్థికవ్యవస్థగా మాత్రమే పరిమితమైన మన దేశంలో పరస్పర సహకారంతో ఏర్పడిన సహకారసంఘాలు 19వ శతాబ్దంలోనే ఏర్పడినట్లు చరిత్ర చెబుతున్నది. అయితే గ్రామీణ ప్రజలైన రైతుల దుర్భర పరిస్థితులను అధ్యయనం చేయడానికి నాటి బ్రిటీష్ పాలకులు 1892 లో నియమించిన "ఫామైన్" కమీషన్‌లో సభ్యుడైన **"సర్ ఫెడరిక్ నికోల్‌సన్"** కృషితో రూపొందించిన నివేదిక 1895లో వెలువడింది. ఆ నివేదిక ఆధారంగానే నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1904లో దేశ తొలి సహకారచట్టాన్ని తీసుకొని వచ్చింది. అందువలననే "సర్ ఫెడరిక్ నికోల్‌సన్" మనదేశ సహకార వ్యవస్థకు పితామహుడిగా చరిత్ర తెలిసిన సహకారవేత్తలు పేర్కొంటుంటారు. బ్రిటన్ దేశంలో పుట్టిన ఆ దార్శనికుడు ఉద్యోగరీత్యా భారతదేశం వచ్చి ఇక్కడే స్థిరపడి తమిళనాడులోని కూనూర్‌లో 1936లో మరణించారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా కూనూర్ సహకార అర్బన్ బ్యాంకు సభ్యునిగా జీవితాంతం కొనసాగడం ఆయన సహకార నిబద్ధతకు నిదర్శనం.

ప్రారంభంలో సహకార వ్యవస్థ ప్రాథమికంగా గ్రామీణ రైతాంగం లక్ష్యంగానే 1904 నాటి చట్టం చేశారు. అయినా అప్పుడప్పుడే అభివృద్ధి చెందుతున్న చేతివృత్తులు, చిన్న చిన్న పారిశ్రామిక సమూహాలు, వాణిజ్యం, మధ్యతరగతి ప్రజలు, విద్యావ్యాప్తి ప్రారంభం కావడం వంటి అనేక కారణాలతో పట్టణీకరణ ప్రాధాన్యత కూడా పెరిగింది. ఫలితంగా పట్టణాలలోని చిరువ్యాపారులు, చేతివృత్తులవారు, కార్మికులు, చిరు ఉద్యోగులు వంటి వారు సంఘటితమై తమ అవసరాలకోసం పట్టణ ప్రాంతాలలో సైతం సహకారసంస్థలను స్థాపించారు. ఆ విధంగా 1904 నుండే సహకారసంస్థలు చట్టపరిధిలో ఏర్పాటు కావడం ప్రారంభమయ్యింది. తదుపరి నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1912 చట్టం ద్వారా సహకార సంస్థల ఏర్పాటును మరింత సరళం చేసింది. ఆ తదుపరికాలంలో 1919లో "మాంటెంగ్ ఛేమ్స్‌ఫర్డ్" సంస్కరణల పేరుతో తీసుకొని వచ్చిన మార్పులలో భాగంగా దేశంలో బ్రిటీష్ ఇండియా నూతన రాజ్యాంగ చట్టాన్ని అమలు చేశారు. ఆ చట్టం అమలు కారణంగా సహకార సంస్థల ఏర్పాటు, నియంత్రణ, మూసివేతకు ఆదేశాలు వంటి అన్ని హక్కులు కేంద్ర ప్రభుత్వం నుండి నాటి ప్రాంతీయ (ప్రావిన్షియల్) ప్రభుత్వాలకు దఖలు పడింది. ఫలితంగా వివిధ ప్రాంతీయ ప్రభుత్వాలు తమ తమ ప్రాంతాలకు వర్తించే విధంగా పలు సహకార చట్టాలను రూపొందించుకున్నాయి. ఆ విధంగా మద్రాస్ ప్రావిన్షియల్‌లో సహకార సంఘాల చట్టం 1932లో రూపొందింది. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం అనంతరం 1964లో రాష్ట్రానికి ప్రత్యేక సహకార చట్టాన్ని రూపొందించారు. తదుపరి కాలంలోనూ దేశంలో సహకార వ్యవస్థను పటిష్టపరిచేందుకు తీసుకొనవలసిన చర్యలను సూచించేందుకు పలు కమిటీలను నియమించారు. ఆ విధంగా 1991లో నియమించిన **"చౌదరి బ్రహ్మప్రకాష్"** నేతృత్వంలోని కమిటీ సిఫారసులకు అనుగుణంగా సహకార సంస్థలకు స్వయం ప్రతిపత్తిని కల్పించేందుకు వీలుగా ఒక నమూనా చట్టాన్ని నాటి ప్లానింగ్ కమీషన్ రూపొందించింది. ఆ నమూనా చట్టానికి అనుగుణంగా రాష్ట్రాలు చట్టాలు రూపొందించుకోవాలని సూచించారు. ఆ నమూనా చట్టం ప్రాతిపదికగా దేశంలో రూపొందించిన తొలి సహకారచట్టం నాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గారి చొరవతో శాసనసభ ఆమోదించి అమలు చేసిన "ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘాల చట్టం-1995" కావడం గమనార్హం.

మనదేశంలో సహకార వ్యవస్థ చట్ట రూపం దాల్చి 2004 నాటికి 100 సంవత్సరాలు పూర్తి అయ్యింది. ఆ సందర్భంగా 2004 లో కేంద్ర ప్రభుత్వ చొరవతో అన్ని రాష్ట్రాల సహకార మంత్రుల సభను న్యూఢిల్లీలో నిర్వహించారు. ఆ సమావేశంలో నూరు సంవత్సరాల సహకార ఉద్యమం సాధించిన విజయాలు,

మారుతున్న కాలానికి అనుగుణంగా సహకార వ్యవస్థలోనూ, రాజ్యాంగంలోనూ, రాష్ట్రాల చట్టాలలోనూ రావలసిన మార్పులపై చర్చించారు. ఆ సమావేశ సిఫారసులకు అనుగుణంగా సహకార రంగంలో చేయవలసిన చట్టపరమైన మార్పులు, సామాజిక, ఆర్ధిక రంగాలలో వచ్చిన పలు మార్పుల నేపధ్యం దృష్ట్యా సహకార వ్యవస్థ స్వరూప స్వభావాలు, వాటి నిర్మాణం, పనితీరులో చేయవలసిన మార్పులను సూచించేందుకు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సహకారవేత్త అయిన శ్రీ శివాజీరావు గిరిధర్ పాటిల్ నేతృత్వంలో ఒక "హైపవర్ కమిటీ"ని ప్రభుత్వం 2005లో నియమించింది. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుండి సహకార రంగం నుండి అభిప్రాయాలు సేకరించిన ఆ కమిటీ విస్తృత చర్చల అనంతరం ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించింది. మారిన పరిస్థితులకనుగుణంగా సహకారసంస్థలను ప్రజలు ఏర్పాటు చేసుకోవడం రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులలో చేర్చాలని కమిటీ సిఫారసు చేసింది. నిరంతరం ఎన్నికైన పాలకవర్గాలు ఉండేలా రాజ్యాంగం ద్వారా నిర్దేశించి, మార్పులు చేయాలని సూచించింది. సహకార సంస్థల ఏర్పాటు, నియంత్రణ మరియు మూసివేసేందుకు సహకార సూత్రాలకు అనుగుణంగా సభ్యుల ఆర్ధిక, స్వఛ్ఛంధ, ప్రజాస్వామ్య భాగస్వామ్యం మరియు స్వయం ప్రతిపత్తి ప్రాతిపదికగా ఉండాలనే నియమాలను రాజ్యాంగంలో పొందుపరచాలని, ఆ సవరణల ద్వారా అన్ని రాష్ట్రాలు తమ సహకార చట్టాలలో మార్పులు చేసే విధంగా నిర్ధేశించాలని కమిటీ సూచనలను సిఫారసు చేసింది. కమిటీ సిఫారసుల నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం 97వ రాజ్యాంగ సవరణ చట్టం రూపొందించి ఆమోదించడం ద్వారా అమలుకు శ్రీకారం చుట్టింది. అయితే రాజ్యాంగ సవరణకు పాటించవలసిన నియమ నిబంధనలను ఉల్లంఘించడంతో తొలుత గుజరాత్ హైకోర్టు, 2022లో సుప్రీంకోర్టులు ఆ చట్టసవరణలోని ప్రధాన అంశాలను రాష్ట్రాలకు వర్తించకుండా నిలువు చేయడం దురదృష్టకరం. అయితే గుజరాత్ హైకోర్టు తీర్పు కన్నా ముందుగానే కొన్ని రాష్ట్రాలు రాజ్యాంగం 97వ సవరణలోని అంశాలను తమ తమ చట్టాలలో చేర్చుకోవడంతో ఆ రాష్ట్రాలలో ఆ నిబంధనలు అమలులోనికి వచ్చాయి. బహుళ రాష్ట్రాల సహకార సంఘాల చట్టంలో సవరణల పూర్తి కావడంతో రాజ్యాంగ సవరణలోని అంశాలు నేడు ఆచరణలోనికి వచ్చాయి. మన రాష్ట్రంలో గత 14 సంవత్సరాలుగా ఆ దిశగా ఎటువంటి నిర్దిష్ట చర్యలు లేకపోవడం దురదృష్టకరం. సహకారవ్యవస్థ పట్ల పాలకుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం.

ఇటీవల కేంద్రప్రభుత్వంలో తొలిసారిగా సహకారమంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. ప్రతి పట్టణంలో సహకార అర్బన్ బ్యాంక్ ఒక్కటైనా ఉండాలని, ప్రతి పంచాయితీలో ప్రాథమిక సహకార పరపతి సంఘం ఏర్పాటు చేయాలని ప్రకటించారు. క్రిందిస్థాయి సహకార సంఘాలను కంప్యూటరీకరించడంతో పాటు వాటిని బహుముఖ కార్యకలాపాల కేంద్రంగా మార్చనున్నట్లు ప్రకటించారు. అంటే పెట్రోల్ బంకులు, వంటగ్యాస్ డీలర్‌షిప్‌లు, పంటల కొనుగోలు, గోడౌన్‌ల నిర్వహణ వంటి పలు లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దానికి అనుగుణంగా సహకార విధాన పత్రాన్ని (Coop. Policy-2025) రూపొందించి ప్రకటించారు. కానీ రాజ్యాంగస్ఫూర్తికి, సహకార సిద్ధాంతాలకు విరుద్ధంగా బ్యాంకింగ్ నియంత్రణ చట్టంలో అనేక సహకార వ్యతిరేక సవరణలు చేసి రుద్దడం విచారకరం. సహకార బ్యాంకులలో సభ్యులచే ఎన్నిక కాబడే డైరెక్టర్లకు 10 సం॥ల పదవీకాలమే ఉండాలని నిర్దేశించడం వాటి ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమే. మన రాష్ట్రంలోనూ సహకారసంస్థలకు ఎన్నికలు నిర్వహించ కుండా వాటిని రాజకీయ కేంద్రాలుగా మార్చడం విచారకరం. ఇటువంటి ఏకపక్ష ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులు సహకార సంస్థలను నిర్వీర్యం చేస్తాయి. 2025వ సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ సహకార సంవత్సరం"గా ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రపంచవ్యాపితంగా అనేక కార్యక్రమాలు జరిగాయి. ఆ స్ఫూర్తి పాలకులలో కొరవడడం దురదృష్టకరం.

వ్యవసాయ, పట్టణ మధ్యతరగతి వర్గాలు లక్ష్యంగా ప్రారంభమయిన సహకార వ్యవస్థ నేడు మనదేశంలోని సమస్త జీవనరంగాలకు విస్తరించింది. ఉత్పత్తితో ముడిపడిన ఎరువుల కర్మాగారాలు, పాలు, పాల ఉత్పత్తులు, స్పిన్నింగ్, విత్తనాల ఉత్పత్తి తదితర అనేక రంగాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. సేవారంగంలో విద్యాసంస్థలు, వైద్యసంస్థలు, సహకార బ్యాంకులు, క్రెడిట్ సొసైటీలు, హౌసింగ్ సొసైటీలు, కన్జూమర్ స్టోర్స్‌లు, లేబర్ సొసైటీలు వంటి పలురంగాలలో నేడు సహకారసంస్థలు పని చేస్తున్నాయి. వృత్తిపరమైన సహకార సంస్థలుగా చేనేత సహకార సంఘాలు, మత్స్యకారుల సహకారసంఘాలు, కల్లుగీత సహకార సంఘాలు వంటి వివిధ వృత్తులలో ఏర్పడి పని చేస్తున్నాయి. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ఏర్పడిన ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక సంస్థలలోని కార్మికులు, ఉద్యోగులు కలిసి ఏర్పాటు చేసుకున్న పలు రకాల సహకార సంస్థలు విస్తృతస్థాయిలో ఏర్పడి పని చేస్తున్నాయి. నేడు మనదేశంలో ఒక అంచనా ప్రకారం 8.54 లక్షల సహకార సంస్థలు వివిధ రంగాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వాటిలో 30 కోట్ల మంది ప్రజలు సభ్యులుగా ఉన్నారు. ప్రపంచంలోనే మనదేశ సహకార వ్యవస్థ అంకెలపరంగా చూస్తే అతి పెద్దది. అయితే వాటి కార్యకలాపాలు, వ్యవస్థలో లోపాలు, సభ్యులలో చైతన్యస్థాయి వాటి అభివృద్ధికి ఆటంకంగా ఉన్నది. పైగా వివిధ స్థాయిలలోని ప్రభుత్వ యంత్రాంగం యొక్క మితిమీరిన జోక్యం వ్యవస్థ మనుగడకు, అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నది. మనదేశంలో 122 సంవత్సరాలుగా ఎన్ని ఆటంకాలు ఎదురైనా విజయవంతంగా నిర్వహించబడుతున్న సహకారవ్యవస్థ ప్రపంచీకరణయుగంలోనూ విజయవంతంగా కొనసాగడం చాలా గొప్ప విషయం. స్వీయ నియంత్రణతో, ప్రజాస్వామిక విలువలను ప్రోది చేస్తూ, సభ్యులకు సంస్థ నాయకత్వం జవాబుదారీగా పని చేస్తూ, సహకార సిద్ధాంతాలను నిజాయితీతో అమలు చేయగలిగితే సహకార వ్యవస్థకు ఎటువంటి ప్రత్యామ్నాయం లేదని, ఆ వ్యవస్థకు మరణం లేదని ప్రపంచ అనుభవం నుండి మన నేర్చుకోవచ్చును. ఆ దిశగా కృషి చేయడం ఆ రంగంలోని వారందరి బాధ్యత.

Importance of a Cooperative Banker

CMA J Prasad, Director

Importance of a Cooperative Banker

Arjun, who has grown in a village with great social values, got an appointment order from an urban cooperative bank (UCB) immediately after completing his B.Tech. Few of his friends got various other opportunities in different fields including in software sector. Few received assignments abroad. He got confused as to his next course of action, viz,, whether to join the Coop Bank or to search for another job. Then he consulted his father's friend, who is serving in a college for competitive exams, Ramakrishna garu, who incidentally has an account with VCB. Ramakrishna garu, being a member of the VCB for the last 20 years, closely observed the functioning of the Bank and the various activities of the bank. He knew fully well about the preferences of Arjun like his commitment to society. He first explained the uncertainty in software field. Then he first explained the cooperative principles and then narrated on the techniques of improving the members' strength by way of catering to suit their needs.

1. Cooperatives are people-centered enterprises owned, controlled and run by and for their members to realise their common economic, social and cultural needs and aspirations.
2. As a cooperative Banker, you will have the previlige of meeting people from all walks of life. The people in different fields like the cooperative banks for different reasons. You have an umpteen number of opportunities for improvement of the business with cooperative spirit. e.g.

(I) The Govt employees, teachers and other professionals like doctors, engineers, lawyers, CAs, CMAs, CSs, tax consultants prefer UCBs for their operational convenience in the evening after 6 pm. or morning before 10 am. Certain Business men, and big contactors prefer your bank due to the bank working on Sundays which is convenient for the operation of lockers and keeping their deposits. Cooperative banks have liberty to fix

their working days and working hours as per the convenience to their members.

(ii) Cooperative banks are free to fix their interest rates on deposits and advances according to the wishes of their members, of course, without any discrimination. The senior citizens prefer to visit cooperative banks due to the additional interest benefit on deposits and homely atmosphere. As cooperative banks are now permitted to extend the door step banking service, certain senior citizens are enjoying the service on par with commercial banks' service.

(iii) Cooperative banks have the flexibility to float the schemes, within the guidelines of RBI. On a count of this advantage, the Freelancers & Independent Contractors, Small Business Owners and Gig Workers and other self-employed in the area are the loyal lot for the bank due to the credit products tailored to suit their needs.

(iv) It is needless to mention that the group of hairdressers, launderers, plumbers, vegetable/ fruit / other Street vendors, electricians, carpenters, etc. in the area are the marketing agents due to the low cost and flexible lending by the UCBs. UCBs extend mortgage loans against small size properties also, which are never entertained by most of the commercial banks.

(v) For any sudden financial requirements, the UCBs have become the trusted destination for loan against gold ornaments at competitive "per gram rate" with very low service charges. The bank is previliged to have the above large group of people as members of the Bank, as they are instrumental in keeping up the cooperative principles. All the above members meet together atleast once in a

year without fail to exchange their views on various aspects and also for further improvements and expansion of the group.

3. As UCBs can now extend their scope of expansion to agricultural sector, you have an opportunity of catering to the need of this vital sector of economy. The potentiality is to be tapped well, showing an opportunity to expand your scope.

4. UCBs can deal with the accounts of not only individuals, but also other constitutionally permitted accounts like sole proprietary concerns, partnership firms, LLPs, Private & Public Limited Companies, Societies, trusts and other special type of accounts. In the course of conducting the business, you will garner the deposits from the above entities, whose promoters are the members.

To the question of Arjun on the precautions to be taken while opening the accounts and granting loans, he further elaborated as under:

1. In the course of opening of the accounts, you should take the opportunity of knowing them fully well including their ID details, house addresses, income level, account turnover details, their requirements on digital usage, etc. which helps in dealing with confidence.

2. In the course of catering to their needs, you should scrutinise their financial statements, income tax returns, salary slips, their borrowing from other institutions, credit score, assets and liabilities, details of their family members and supporters for their borrowing, partnership deeds in case of partnerships & LLPs, certificate of incorporation & memorandum and association etc, in respect of companies. This enables you to fully know about your customer's business requirements.

When Arjun asked on the Acts related to Banking, Ramakrishna garu has started as follows: Multifarious activities involved in the functions drive you to learn various Acts and Laws including the following atleast to the extent applicable to your day to day functioning:

(1) Multi-State Co-operative Societies Act, 2002: Cooperative Societies Acts (both state and central) to understand the objective and functioning for the welfare of members.

(2) The Negotiable Instruments Act, 1881 : To understand the legal aspects of cheques, bills of exchange, and promissory notes. The counter staff are required to know this act while passing of cheques, return of cheques with the reasons, for carrying out stop payment instructions, dealing with bills of exchange and pronotes.

(3) Indian Contract Act 1872: To understand certain terms like lawful consideration, offer & acceptance, lawful objective, mutual free consent, legal competency, free will, certainty of terms, etc. for scrutiny, sanction and disbursement of loans.

(4) Income Tax Act 2025: To understand the (i) TDS limits for depositors, rent payments to land lords, professional fees to lawyers, engineers, auditors, other service contractors, employees etc., , and (ii) the consequences of non-collection & non- remittance/ delayed remittance beyond due date (iii) proper & timely filing of periodical returns and (iv) finally for payment of IT for your own organisation.

(5) Companies Act 2013: To understand the norms of private limited company, public limited company, Listed Company, Holding Company, Subsidiary company, etc. and to understand their documentary requirement like memorandum & articles of association, importance of company's seal, board resolution, filing of charges & its time line, etc. for opening of current accounts &/ sanction of loans..

(6) Indian Partnership Act 1932: To understand the unrestricted liability of each partner, the maximum & minimum number of partners, etc. for opening of current accounts and processing of loans and obtaining documents.

(7) Limited Liability Partnership Act 2008: To understand the LLPs and their liability restrictions for processing of loans and for other banking operations and other aspects.

(8) Reserve Bank of India Act, 1934 (regulatory framework) : To understand the monetary policy and the framework for regulating banks and NBFCs.

(9) Banking Regulation Act, 1949 : To understand that the Banking companies require a license from the RBI to operate, various guidelines and restrictions on banking operations including on deposits and loans, compliance of various regulatory issues like maintenance of reserves, supervisory issues, etc.

(10) Bankers' Books Evidence Act, 1891 which

governs the use of bank records as evidence in legal proceedings when the execution itself is disputed.

(11) Foreign Exchange Management Act, 1999 (FEMA): Regulates cross-border transactions and authorized foreign exchange dealers. This helps to understand that the matters like foreign trade, remittance in foreign currency and their restrictions, Rules on opening & maintenance of NRO, NRE and FCNRB accounts, etc. This is an area of future expansion of your Bank.

(12) The Indian Stamp Act 1899: To understand the requirements of stamps and its value on various instruments as we are required to obtain loan documents with proper stamping as required by law and also to prove a validity of documents in the courts.

(13) Registration Act 1908: The Banker should also know this to accept, verify and deal with the documents received for mortgage.

(14) MSMED Act, 2006 : Based on the investment in plant and machinery/equipment AND annual turnover, companies are classified as Micro, Small, or Medium Enterprises in manufacturing and services categories. Lending to this sector falls under priority category.

(15) Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 (SARFAESI): Allows banks to seize and sell secured assets to recover NP loans with the vested quasi- judicial authority.

(16) Prevention of Money Laundering Act, 2002: This act Imposes anti-money laundering obligations on banks and hence it is obligatory to understand.

(17)The Insolvency and Bankruptcy Code, 2016: Governs the resolution of distressed assets and insolvency.

(18) Consumer Protection Act, 2019: As the act covers banking services also, allowing customers to approach consumer forums for deficiency of services, it is very much necessary to know this act.

(19)Deposit Insurance and Credit Guarantee Corporation Act, 1961: This Provides insurance cover for deposits upto Rs.5 lakhs (as of now) and guarantee credit given to SMEs. Knowledge required for canvassing deposits and timely payment of premium. VCB is yet to enroll for credit guarantee.

(20)Information Technology Act, 2000: Validates electronic transactions and digital signatures and we should understand this aspect.

(21)Arbitration Act 1996 and subsequent amendments: It's the defined law regarding arbitrations in India applicable to cooperative banks also.

(22) Banking Laws (Amendment) Act, 2025: Updates several acts, increasing "substantial interest" definitions to 2 crore and aligning cooperative bank tenures with constitutional amendments. When Arjun asked on the RBI's dealings with cooperative banks, Ramakrishna garu explained that

1. When the Govt wants to distribute the coins minted or currency printed, they look for you. When the Govt impounds currency they look for you. When Govt decides to build cashless economy, UCBs are also the channel for propagation of digital products. When people want to exchange soiled notes or tender impounded notes they look for you.
2. You will help the Govt in capital allocation through collection of surplus funds (investment in Govt securities), keep the economy moving by facilitating transactions, help the Govt in financial inclusion and help in risk management by hedging against FX fluctuations and insuring the deposits through DICGC.

All your actions are transparent and for the mutual benefit of the members. Members are with you in recovery front and there is no third party interference. Of course, the interference of the Regulator is well understood by the members. Branches are the source for distribution of the dividend to members every year.

You will be ever remembered by all the co-members as you are their banker also.

Now you would have understood why banking is called the backbone of the economy and all the bankers are indispensable.

Be proud to be a cooperative Banker !!!

The next day Arjun joined the UCB without any second thought. Let us all convey our best wishes!!!

యువతను ఆలోచింపజేసిన అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు

చిన్నం కోటేశ్వరరావు
డైరెక్టర్

ప్రపంచ మానవాళి మనుగడకు సహకార వ్యవస్థ బలోపేతమే మార్గమని భావించిన ఐక్యరాజ్యసమితి 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఏడాదంతా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రధానంగా విద్యార్థులు, యువతను ఆలోచింపజేశాయి. సహకార వ్యవస్థను ప్రోత్సాహించాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పాయి. 2012వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి 13 సంవత్సరాల్లో రెండవసారి 2025ను ప్రకటించడాన్ని బట్టి చూసే మెరుగైన సమాజ నిర్మాణంలో కోఆపరేటివ్ సంస్థల ప్రాధాన్యత ఎలాంటిదో అర్థమవుతుంది. ఈ బాధ్యతను స్వీకరించిన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గంలో ప్రధాన అంశంగా చర్చించింది. తెలుగు రాష్ట్రాల్లో అప్పటి వరకు ఉన్న 57 బ్రాంచిల్లో సహకార వ్యవస్థ ప్రాధాన్యతపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు, యువతకు క్రీడాపోటీలు, కార్మికులు, మహిళలు, సహకారవేత్తలతోపాటు మన బ్యాంకు సభ్యులకు విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆయా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించాలని కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ముందుగా ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు 110వ వార్షికోత్సవం, అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలను కలిపి గత ఏడాది ఫిబ్రవరి 15వ తేదీన విశాఖపట్నంలోని సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరేనాలో ఘనంగా ప్రారంభించుకోవడం ద్వారా బ్రాంచి స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు పిలుపునిచ్చింది. బ్యాంక్ అప్పటి ఛైర్మన్ శ్రీ చలసాని రాఘవేంద్రరావు గారి అధ్యక్షతన జరిగిన ప్రారంభ వేడుకలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్(నాఫ్‌కాబ్) ఛైర్మన్ లక్ష్మీదాస్(న్యూఢిల్లీ), బ్యాంకు పూర్వ ఛైర్మన్ మానం ఆంజనేయులుతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ నేతలు, సహకారవేత్తలు, రాజకీయ ప్రముఖులు, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు కుటుంబసభ్యులు పెద్దఎత్తున తరలివచ్చి సహకార సంవత్సర వేడుకులను విజయవంతం చేశారు. ఈ క్రమంలో బ్రాంచిల ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని మూడు జోన్లు, విజయనగరం, కాకినాడ, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్ జోన్లలోని 63 ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, విద్యార్థులకు వ్యాసరచన లాంటి పోటీలు నిర్వహించడం ద్వారా సహకార సంస్థలను యువత, విద్యార్థులు ప్రోత్సాహించాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. ఈ సదస్సులు, విద్యార్థుల పోటీల్లో ప్రత్యక్షంగా

కృష్ణాజిల్లా, మచిలీపట్నంలోని కృష్ణాయూనివర్సిటీ ప్రాంగణంలో వర్సిటీ విద్యార్థులుతో జరిగిన సదస్సులో అంతర్జాతీయ సహకార సంవత్సర లోగోను ఆవిష్కరిస్తున్న మన బ్యాంకు ఛైర్మన్ శ్రీ జె వి సత్యనారాయణమూర్తి, వర్సిటీ వైస్ ఛాన్సలర్ కూనా రాంజీ తదితరులు

5,400 వేల మంది ఇంటర్, బీఏ, బికాం, ఎంఎ, ఎంకాం, బీబీఏ, ఇంజనీరింగ్, సైన్స్ గ్రూపుల విద్యార్థులతోపాటు 9, 10వ తరగతి విద్యార్థులు. సహకార సంఘాల సభ్యులు భాగస్వాములయ్యారు. పోటీల నిర్వహణతో ఆయా కళాశాలల్లోని ఇతర విద్యార్థులతోపాటు వివిధ పత్రికలు, న్యూస్ ఛానల్స్‌లో వార్తల ద్వారా సుమారు లక్ష మంది ప్రజలకు ఐక్యరాజ్య సమితి లక్ష్యాలను వివరించడంలో వీసీబీ తన కర్తవ్యాన్ని నెరవేర్చింది. ఆయా చోట్ల విద్యావేత్తలు, సహకారవేత్తలు, ఐఏఎస్ అధికారులు, సహకార సంస్థల ప్రతినిధులు, ఆయా జిల్లాల కోఆపరేటివ్ అధికారులు హాజరై అంతర్జాతీయ సహకార సంవత్సరం స్ఫూర్తిని చాటారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీ ఆడిటోరియంలో సైన్స్, ఆర్ట్స్ విద్యార్థుల సదస్సులో కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కూన రాంజీ, వర్సిటీ రెక్టార్ ఎం.వి బసవేశ్వరరావుతోపాటు బ్యాంకు



విశాఖపట్నంలోని వి.ఎం.ఆర్.డి.ఎ చిల్డ్రన్ ఎరినా ప్రాంగణంలో అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలను ప్రారంభిస్తున్న నాఫ్‌కబ్ ఛైర్మన్ శ్రీ లక్ష్మీదాస్ (న్యూఢిల్లీ), సుప్రసిద్ధ సహకారవేత్త శ్రీ మానం ఆంజనేయులు, మన బ్యాంకు అప్పటి ఛైర్మన్ శ్రీ చలసాని రాఘవేంద్రరావు తదితరులు

ఛైర్మన్ జేవి సత్యనారాయణమూర్తి, వివిధ విభాగాల అధిపతులు అంతర్జాతీయ సహకార సంవత్సర లోగోను విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఏలూరు జిల్లా నూజివీడులో కార్మికులు, పట్టణ ప్రజలతో జరిగిన సదస్సుతో నాఫ్‌కాబ్ డైరెక్టర్, మన బ్యాంకు వైస్ ఛైర్మన్ శ్రీ చలసాని రాఘవేంద్రరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఐఏఎస్, ఏలూరు జిల్లా కోఆపరేటివ్ అధికారి మరీదు శ్రీనివాసరావు ప్రసంగించారు. గుంటూరులోని మల్లినేని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సదస్సులో సుప్రసిద్ధ సహకార వేత్త, మన బ్యాంకు పూర్వ ఛైర్మన్ శ్రీ మానం ఆంజనేయులు గారు పాల్గొన్నారు. విజయవాడ సమీపంలోని కేఎస్ యూనివర్సిటీ ఆడిటోరియంలో బీబీఏ విద్యార్థుల సదస్సులో బీబీఏ హెచ్‌వోడీ పి.వెంకటేశ్వరరావు, ఫారిన్ లాంగ్వేజ్ విభాగ అధిపతి బుడ్డిగ జమిందార్, మన బ్యాంకు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ అంజయ్య హాజరయ్యారు.. ఆచార్యా నాగార్జున యూవవర్సిటీ విద్యార్థుల సదస్సులో వీసీ ప్రొఫెసర్ కె.గంగాధరరావు, ప్రొఫెసర్లు ఆర్ శివరామప్రసాద్, ఎన్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు. బాపట్లలోని ఎన్‌టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో ఇంజనీరింగ్ విద్యార్థుల సదస్సులో డాక్టర్ ఎన్‌టిఆర్ సీఎఫ్‌ఎస్‌టి కాలేజీ అసోసియేట్ డీన్ ఎం సర్థార్ బాగీ వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కాకినాడ జోన్‌ల తుని బ్రాంచి ఆధ్వర్యంలో 15 స్కూల్స్‌లో విద్యార్థులక్కు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఒక్కో స్కూలు నుంచి ఫస్ట్, సెంకడ్ ర్యాంకుల విద్యార్థులతో మరోసారి పరీక్ష ఏర్పాటు చేసి విజేతలకు మన బ్యాంకు డైరెక్టర్ డాక్టర్ చెలికాని కృష్ణమోహన్ బహుమతులు అందించారు. రామచంద్రపురంలో కోఆపరేటివ్ సొసైటీల ప్రతినిధులు, వీసీబీ సభ్యులు, స్థానిక ప్రముఖులతో సదస్సు ఏర్పాటు చేశారు. విశాఖ మెయిన్ బ్రాంచి ఆధ్వర్యంలో రుషికొండలోని జీవీపీ బీబీఏ కాలేజీ విద్యార్థులకు వ్యాసరచన పోటీల విజేతలకు కళాశాల వైస్‌చాన్స్‌లర్, హెచ్‌వోడీలు, మన బ్యాంకు డైరెక్టర్ శ్రీ పీవీ నరసింహమూర్తి తదితరులు బహుమతులు అందజేశారు. మంత్రిపాలెం బ్రాంచ్ ఆధ్వర్యంలో శ్రీ ఆథిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎడి క్యాంపస్ ప్రాంగణంలో డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బొబ్బిలి బ్రాంచి ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో డిగ్రీ విద్యార్థుల వ్యాసరచన పోటీల్లో విజేతలకు బ్యాంకు ఈడీ ఎ రామకృష్ణారావు, డైరెక్టర్ కందా ప్రసాద్‌తోపాటు కళాశాల ప్రినిపాల్ బహుమతులు అందించారు. చిత్తూరు ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని నాగోల్ బ్రాంచి ఆధ్వర్యంలో స్థానిక గీతాంజలి ఉమెన్స్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహనర సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు బ్యాంకు డైరెక్టర్లు సి. సుకుమార్, జొన్నలగడ్డ ప్రసాద్, ఆవని ప్రసంగించారు. విద్యార్థులకు, పోటీలు, అవగాహన సదస్సుల ద్వారా బ్యాంకు పాలకవర్గ సభ్యులతోపాటు బ్యాంకు కార్యనిర్వహణాధికారి శ్రీమతి వీవీ వరలక్ష్మి, జోనల్ మేనేజర్లు, మేనేజర్లు సహకార వ్యవస్థ ప్రాధాన్యతపై విస్తృత ప్రచారం చేశారు. సభ్యులే యజమానులుగా వారి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అవసరాలు, ఆకాంక్షలను నెరవేర్చుకునే ప్రజా సంస్థలుగా కోఆపరేటివ్ సంస్థలు క్షేత్ర స్థాయిలో ఎలాంటి పాత్ర నిర్వహిస్తున్నాయో వివరించారు. ఆదిమానవుల జీవనంలో ఆకలి తీర్చుకోవడం కోసం సమిష్టిగా జంతువులను వేటాడే సమయంలో, పూర్వము ఒకటి ఇంటో శుభకార్యమో, అశుభకార్యమో జరినప్పుడు చుట్టుపక్కల వారు వారి వద్ద ఉన్న వస్తువులను ఆయా కుటుంబాలను సమకూర్చినప్పుడు, నేడు యాంత్రిక జీవనంలో ఉదయం నుంచి రాత్రి నిద్రించేవరకు ప్రజలు వినియోగిస్తున్న వస్తువుల తయారీలో ప్రజల సహకారాన్ని వివరిస్తూ ప్రజల జీవనంలో సహకారం అనేది అంతర్భాగంగా ఉందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల సహకార సంస్థల్లో 100 కోట్ల మంది సభ్యులు భాగస్వాములుగా సహకార వ్యవస్థ ఎంత బలంగా ఉందో విద్యార్థులకు తెలియజెప్పారు. ప్రపంచ జనాభాలో 12 శాతం మంది ప్రజలు సహకార సంస్థల్లో సభ్యులుగా సంపద సృష్టిలో కీలక భూమిక పోషిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. . ఐక్యరాజ్యసమితి రెండవసారి అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని ప్రకటించడం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో సహకార రంగం ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రపంచానికి చాటిచెప్పిందన్నారు. సమాజంలో ఆకలి, పేదరికం నిర్మూలన, అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, అందరికీ గృహ వసతి, గౌరవ ప్రదమైన ఉద్యోగం, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి అనేక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంస్థలు కీలక పాత్ర పోషిస్తూ ఐక్యరాజ్యసమితి లక్ష సాధనను వేగవంతం చేసే ప్రక్రియలో ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

Cyber Literacy – The Need of the Hour

V.V.B. Varalakshmi, CEO

In today's digital age, the internet has become an integral part of our daily lives. From education and banking to shopping, commun-ication, and entertainment, almost every activity is connected to the digital world. While technology has made life easier and more convenient, it has also brought new challenges in the form of cyber threats. Therefore, cyber literacy has emerged as a critical necessity and truly the need of the hour.

Cyber literacy means having the knowledge and skills to use computers, mobile phones, the internet, and other digital technologies safely and responsibly. It helps people access information, protect their personal data, identify online threats, and use digital platforms wisely.

Cyber literacy enables individuals to recognize suspicious emails, fake websites, fraudulent messages, and harmful software. By understanding these risks, people can take appropriate precautions and protect themselves from cyber fraud and financial loss.

Cyber literacy is particularly important for students and young people, who spend considerable time online. They should be aware of safe internet practices, responsible use of social media, privacy protection, and the risks of sharing personal information online. This awareness helps them become responsible and informed digital citizens.

Organizations and businesses also benefit from cyber literacy. Employees who understand cybersecurity practices are less likely to fall victim to cyberattacks, thereby helping protect sensitive organizational information. Regular awareness and training programs strengthen the overall security of an organization.

Common Cyber Threats

Term	Meaning	Example
Phishing	A fraudster pretends to be a trusted person or organization to steal passwords, OTPs, or bank details.	A customer receives an SMS claiming to be from a bank asking him to update KYC details through a fake website.
Identity Theft	Using another person's personal information without permission for fraud or financial gain.	A criminal uses someone else's Aadhaar and PAN details to obtain a loan.
Online Fraud	Any cheating or scam carried out through the internet.	A person pays for a product on a fake shopping website but never receives it.
Hacking	Unauthorized access to a computer, network, or account.	A hacker breaks into a company's system and steals customer information.
Cyberbullying	Using online platforms to harass, threaten, or embarrass someone.	A student receives repeated abusive messages on social media.
Misinformation	Sharing false or misleading information without checking if it is true.	A fake social media message claims that a bank is closing down, causing unnecessary panic among customers.

Smishing (SMS Phishing)	Fraud carried out through SMS or text messages.	A customer receives an SMS stating, "Your bank account will be blocked. Click here to update KYC," leading to a fake website.
Vishing (Voice Phishing)	Fraud carried out through phone calls where criminals impersonate trusted entities.	A caller claiming to be a bank official asks for OTPs or debit card details to "verify" the account.
WhatsApp Scam	Fraudulent messages sent through WhatsApp to steal money or personal information.	A scammer impersonates a relative and urgently requests money through UPI.
QR Code Scam	Fraudsters use fake QR codes to steal money or information.	A seller sends a QR code claiming it is for receiving payment, but scanning it actually authorizes a payment from the victim's account.
UPI Fraud	Deception involving UPI applications and transactions.	A fraudster sends a "Collect Request" and asks the victim to approve it to receive money, resulting in money being debited instead.
Spoofing	Faking an identity, phone number, email address, or website to appear legitimate.	A caller's number appears as the bank's customer care number even though it is operated by a fraudster.
Malware	Malicious software designed to damage devices or steal data.	A user downloads a fake mobile app that secretly captures passwords and banking details.
Ransomware	Malware that locks files or systems and demands payment for restoration	A company's computer network is encrypted, and hackers demand a ransom to restore access.
Social Engineering	Manipulating people into divulging confidential information or performing actions.	A fraudster convinces a customer that their account is under threat and persuades them to share an OTP.

Think Before You Click, Share, or Trust. Verify the source of messages, protect personal information, use strong passwords, and report suspicious online activities promptly to prevent cyber frauds.

Measures Taken by RBI and C-DAC to Curtail Cyber Attacks in Banks

With the rapid growth of digital banking services, cyber threats and online frauds have become major concerns for the banking sector. To strengthen cybersecurity and protect customers, the Reserve Bank of India (RBI) and the Centre for Development of Advanced Computing (C-DAC) have introduced various measures and initiatives to enhance cyber resilience in banks.

Measures Taken by RBI

1.Cyber Security Framework for Banks:

RBI has issued comprehensive cybersecurity guidelines requiring banks to establish a robust cyber security framework, identify cyber risks, and implement appropriate security controls. Banks are required to have a Board-approved Cyber Security Policy and Cyber Crisis Management Plan.

2.Strengthening IT Governance:

RBI has prescribed detailed directions on IT Governance, Risk Management, Information Security, and Assurance Practices. These guidelines help banks strengthen internal controls and improve cyber resilience.

3.Cyber Security Operations Centre (C-SOC):

Banks are encouraged to establish Cyber Security Operations Centres for continuous monitoring of cyber threats, analysis of security events, and prompt response to incidents.

4.Vulnerability Assessment and Penetration Testing (VAPT):

RBI mandates periodic Vulnerability Assessment and Penetration Testing of critical systems to identify and rectify security weaknesses before they can be exploited by attackers.

5.Cyber Incident Reporting:

Banks are required to promptly report significant cyber incidents to RBI and CERT-In, enabling coordinated response and mitigation measures.

6.Customer Awareness Programmes:

RBI regularly promotes customer awareness regarding phishing, online fraud, fake websites, OTP sharing, and safe digital banking practices. Customer education is considered a key defence against cyber fraud.

7.AI-Based Fraud Detection:

RBI has supported the adoption of AI-based tools such as MuleHunter.AI to identify and prevent fraudulent or mule accounts used for cybercrime and money laundering.

8.Secure Banking Domains:

RBI has introduced dedicated internet domains such as "bank.in" to help customers identify genuine banking websites and reduce phishing attacks.

9.Dedicated Number Series for Banking Calls:

RBI has mandated the use of dedicated telephone number series to help customers identify genuine banking calls. Numbers starting with 1600 are used for service and transaction-related calls, while those starting with 1400 are used for promotional calls. This measure helps reduce fraud, phishing, and customer confusion.

Cyber literacy is not merely a technical skill; it is an essential life skill in the 21st century. As digital technologies continue to evolve, individuals must remain informed about emerging cyber risks and adopt safe online practices. A cyber-literate population is better equipped to protect itself from cyber threats and to harness the benefits of technology responsibly.

As our dependence on digital platforms grows, investing in cyber literacy is not an option but a necessity. Therefore, promoting cyber literacy at all levels of society is truly the need of the hour.



MVSSNS Prasad,
General Manager

IMPORTANCE OF DOCUMENTATION IN LOAN PROCESSING

The importance of proper execution of documents need not be emphasised. Documentation establishes legal relationship between the lender i.e. Banker and the borrower. It avoids ambiguity. Obtaining appropriate documents is as important as proper execution of documents, as documents are the primary sources of evidence in the court of law in case of any dispute between two parties. By following proper documentation procedures, Bank can mitigate the risk of non-compliance and potential legal repercussions.



General Guidelines for Execution of Documents:

- Ensure it is properly stamped.
- Fill up the documents neatly either with a standard brand of indelible ink or Ball pen. Don't use either marker pen or gel pens.
- Get the documents executed in the presence of officer who is responsible for it
- The officer concerned should identify the person personally
- Documents to be filled in one handwriting in single sitting
- Borrower or guarantor whoever is signing they should sign in full in same style in all the documents.
- No initials are permitted in the documents
- Ensure that all types of additions, deletions, alterations, etc., should be authenticated by the executants under their full signature.
- No overwriting is permitted in the documents
- Date and place of execution should be mentioned invariably and should be executed in the premises of the Branch preferably.
- Signature of the borrower should be obtained on each page and also on pages facing each other and across the fold of the documents in such a manner that the signature runs on both the pages.
- Obtain signature at the end of the loan agreement forms and also at the end of the schedule of the securities
- Where the borrower is an illiterate person, the contents of the documents should be explained to him/her in a language that he/she understands it. A separate letter having explained the contents of the documents executed to be obtained and keep on record.
- Interest rate to be correctly mentioned
- Keeping the documents blank in one or more column(s) in the documents may invalidate the whole document or may pose legal complication at the time of enforcement.

How to avoid mistakes in execution of documents :

On receipt of sanction letter from the competent authority Jot down on a piece of paper or a note book:

- Constitution of the borrower i.e. Individual, Proprietary, Partnership /Liability Company/ HUF/ Society/ Trust etc.,
- If it is individual jot down the name and other details of the Borrower/co obligants and guarantor who are going to sign.
- If it is a proprietary/ partnership/ LLP/ Company/ society/ trust etc., ask the prospective borrower to keep the For stamp ready on the date of execution as all the documents have to be signed with a stamp.
- In case of partnership/LLP/Society/Trust etc., note down the names of (from the respective constitutional documents) the persons who are authorised to execute the documents and cross check with the borrower before preparing the documentation.
- Identify and jot down what are all the documents necessary for execution of documents
- Fix the date of documentation(with mutual consent) in advance and inform all concerned to be present in office for document execution
- Keep the documents properly filled in one sitting with one pen undated.
- Once the documents are executed in the presence of the official responsible for it, date it in the presence of the borrower and guarantors.
- Number each of the signature to be obtained in each of the documents with pencil i.e. 1,2,3,4 etc., for each of the executant so that once the execution is completed you can cross check to avoid ommissions.

As stated earlier Loan documentation is a critical component in the entire loan process. Don't treat it from audit or compliance angle. A properly executed documentation

- **Benefits both borrowers and Banker.**
- **Provides legal protection**
- **Ensures compliance with regulations, Establishes clarity in terms and conditions, documents collateral**

ప్రగతి పథంలో పిఠాపురం బ్రాంచ్

గంధం రవికుమార్,
బి.ఎమ్. పిఠాపురం బ్రాంచ్

ఆర్థిక రంగంలో నూతన అవకాశాలు విస్తరిస్తున్న ఈ కాలంలో, నమ్మకమే పెట్టుబడిగా, సేవలే బలంగా మన ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సభ్యులు, ఖాతాదారుల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతోంది. ఈ మహత్తర ప్రయాణంలో పిఠాపురం బ్రాంచ్ కూడా విశేష పురోగతి సాధిస్తూ బ్యాంకు అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తోంది.

మా పిఠాపురం బ్రాంచ్ సేవల విస్తృతి, విజయాల ప్రస్థానం

మన పిఠాపురం బ్రాంచ్ కేవలం పట్టణ ప్రాంతానికే పరిమితం కాకుండా, పరిసర ప్రాంతాల్లోని తొమ్మిది మండలాలకు తన సేవలను విస్తరించి, సభ్యులు, ఖాతాదారులకు ఆర్థిక సహకారం అందిస్తోంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజల అవసరాలను గుర్తించి వారికి సకాలంలో బ్యాంకింగ్ సేవలు అందించడం ద్వారా విశ్వాసాన్ని సంపాదించుకుంది.

ఈ విశ్వాసం, మా సిబ్బంది అంకితభావం మరియు సేవా దృక్పథం ఫలితంగానే 2025-26 ఆర్థిక సంవత్సరంలో పిఠాపురం బ్రాంచ్ ఒక విశిష్టమైన మైలురాయిని చేరుకుంది. ఆర్థిక సంవత్సరంలో మొత్తం 339 మార్టిగేజ్ రుణాలను మంజూరు చేసి, రూ.23.06 కోట్ల ఆర్థిక సహాయాన్ని ఖాతాదారులకు అందించాము. ఈ యొక్క రుణాల్లో అత్యధిక వృద్ధి సాధించినందుకు గుర్తింపుగా బ్యాంకు వ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "Other Than Gold Loans - Top Achievers" అవార్డును సగర్వంగా అందుకోవడం మా బ్రాంచ్‌కు గర్వకారణం.

మార్టిగేజ్ రుణాల వృద్ధికి ప్రధాన కారణాలు

1. కస్టమర్ అవసరాలే మా ప్రాధాన్యత

సొంత ఇంటి నిర్మాణం, వ్యాపార విస్తరణ, కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, వివాహాలు లేదా ఇతర అత్యవసర అవసరాల కోసం రుణం కోరుతూ వచ్చిన ప్రతి ఖాతాదారునితో వ్యక్తిగతంగా చర్చించి వారి అవసరాలను పూర్తిగా అర్థం చేసుకుంటాము. వారి ఆదాయ వనరులు, ఆర్థిక స్థితి, ఆస్తి విలువ మరియు చెల్లింపు సామర్థ్యాన్ని పరిశీలించి వారికి తగిన రుణ సౌకర్యం కల్పిస్తాము.

2. తక్కువ వడ్డీ రేట్లు - పూర్తి పారదర్శకత

ఇతర బ్యాంకులు మరియు ఎన్‌బీఎఫ్‌సీలతో పోలిస్తే మన బ్యాంకులో వడ్డీ రేట్లు తక్కువగా ఉండటం ఖాతాదారులకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రుణానికి సంబంధించిన అన్ని నిబంధనలు, చార్జీలు, చెల్లింపు విధానాలను ముందుగానే స్పష్టంగా వివరించడం ద్వారా విశ్వాసపూర్వక సంబంధాలను నిర్మించగలిగాము.

3. వేగవంతమైన రుణ ప్రక్రియ

రుణ దరఖాస్తు అందిన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన, ఆస్తి మూల్యాంకనం, చట్టపరమైన ధృవీకరణ వంటి ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి తక్కువ సమయంలోనే రుణం మంజూరు చేయడానికి కృషి చేస్తున్నాము. ఈ వేగవంతమైన సేవల వల్ల ఖాతాదారులు అనవసరమైన జాప్యాలను ఎదుర్కొనాల్సిన అవసరం లేకుండా పోయింది.

4. మా ఖాతాదారులే మా బ్రాండ్ అంబాసిడర్లు

మన సేవల పట్ల సంతృప్తి చెందిన ఖాతాదారులే మన బ్యాంకుకు ఉత్తమ ప్రచారకర్తలుగా మారారు. వారు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకు సేవల గురించి తెలియజేస్తూ కొత్త ఖాతాదారులను పరిచయం చేస్తున్నారు. ఈ నోటి మాట ప్రచారమే (Word of Mouth Publicity) పిఠాపురం బ్రాంచ్‌లో మార్టిగేజ్ రుణాల వృద్ధికి అత్యంత ముఖ్యమైన కారణాలలో ఒకటిగా నిలిచింది.

పిఠాపురం బ్రాంచ్ సాధించిన ప్రగతి కేవలం గణాంకాలు మాత్రమే కావు; అవి ఖాతాదారులు మనపై ఉంచిన విశ్వాసానికి, సిబ్బంది అంకితభావానికి, పాలకవర్గం అందించిన మార్గదర్శకత్వానికి ప్రతీకలు. సభ్యుల అభ్యున్నతే బ్యాంకు అభివృద్ధి అనే సిద్ధాంతంతో, రానున్న రోజుల్లో కూడా మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల ఆర్థిక ప్రగతికి భాగస్వామిగా నిలవడం మా లక్ష్యం.

గ్రేట్ UPI లవ్ ట్రైయాంగిల్

(Paytm, PhonePe, మరియు నా వాలెట్ మధ్య మసాలా యుద్ధం)

"ఒక గుంటూరు చాయ్ లవర్ కథ"

SK. ROSHAN VALI (Deputy Manager)
Bapatla Branch

ఇది అంతా ₹20 చాయ్, వేడి మిర్చి బజ్జీతో మొదలైంది. నేను, నా ఫోన్, నా వాలెట్—సాధారణ రోజును ఆస్వాదిస్తున్నాం. నేను అసలు గుంటూరు స్పైస్ లవర్—జేబులో క్యాష్, రోడ్‌సైడ్ మిర్చి బజ్జీ స్నాక్స్‌కు ఎప్పుడూ రెడీగా ఉండే వాడిని.

అప్పుడే అకస్మాత్తుగా UPI నా జీవితంలోకి టాలీవుడ్ మాస్ హీరోలా ఎంట్రీ ఇచ్చింది—డప్పు శబ్దాలు, ఎరుపు లైట్లు, ఫుల్ యాక్షన్! నాకు తెలియకుండానే Paytm, PhonePe, నా వాలెట్—మూడింటి మధ్య ట్రయాంగిల్ ప్రేమ మొదలైంది. నా చాయ్ బిల్లును ఎవరు చెల్లించాలన్నదే యుద్ధం!

మొదటగా Paytm వచ్చాడు—కూల్ బ్లూ కలర్, స్టైలిష్, మహేష్ బాబు వైబ్స్‌తో.

"Scan me, రా!" అని స్మూత్‌గా చెప్పింది, గోంగూర పచ్చడి కంటే హాట్‌గా క్యాష్‌బ్యాక్ ఆఫర్లు చూపిస్తూ.

నేను ఆగలేకపోయాను. ₹50 పకోడీలు, ₹100 మటన్ ఫ్రై—ప్రతి పేమెంట్ ఎక్సైటింగ్‌గా అనిపించింది. నా పాత వాలెట్ మాత్రం కన్నెర్ర చేసింది.

"ఇప్పుడు నేను మాడర్న్!" అని నా వాలెట్‌ను మంచం కిందకి విసిరేశాను.

అప్పుడే PhonePe వచ్చాడు—బాలయ్య సినిమా లా – పసుపు రంగులో, పవర్‌ఫుల్‌గా.

"Zero fees, రా!" అని గర్వంగా అన్నాడు. ఒక ట్యాప్—బూమ్! గుంటూరు మిర్చి కారం లాగా వేగంగా పేమెంట్ అయ్యింది.

Paytm కోపంతో:

"వెన్నుపోటు పొడిచారు!" అని అరుస్తూ ₹10 క్యాష్‌బ్యాక్ ఆఫర్ విసిరింది.



నా వాలెట్ ఇక సహించలేక బయటకి వచ్చింది. పాత ₹10 నోట్లు విసిరేస్తూ:

"హే యాప్ ఫెలోస్! డీమోనిటైజేషన్ టైంలో నిన్ను ఎవరు కాపాడారు? నేను కాదా!" అని బిగ్గరగా ప్రశ్నించింది. అది పాత టీ స్టాల్ స్మెల్‌లా అనిపించింది.

కానీ అసలు యుద్ధం ప్రసాద్ గారి చాయ్ స్టాల్ దగ్గర జరిగింది—గుంటూరులో హాటెస్ట్ టీ స్పాట్.

నేను వేడి చాయ్, మిర్చి బజ్జీ పట్టుకుని ఉండగా, ప్రసాద్ గారు అరుస్తున్నారు:

"ఇప్పుడే బిల్లు కట్టు లేకపోతే వెళ్ళిపోరా!"

లైన్ పెద్దది—ఆటో డ్రైవర్లు, స్టూడెంట్లు అందరూ నన్నే చూస్తున్నారు.

Paytm ట్రై చేశాను—క్రాష్.

"Server busy" వర్షంలో నానిన బజ్జీలా Paytm ఫెయిల్ అయింది.

PhonePe ట్రై చేశాను—OTP రాలేదు.

హారర్ సినిమా గోస్ట్‌లా మాయమైంది.

నా వాలెట్ జేబులోనుండి నవ్వింది:

"డిజిటల్ సమస్యలు ఎంజాయ్ చేయ్!" అని.

నాకు చెమటలు పట్టాయి. చివరికి పక్కనే ఉన్న జిలేబి బాయ్ దగ్గర ₹20 నాణెం అప్పు తీసుకున్నాను. నా గర్వం పండు మిర్చి కంటే ఎక్కువగా కాలిపోయింది.

ఇంతలో యాప్స్ మళ్ళీ ఫైట్:

"నీ యాప్ బాగోలేదు!" – Paytm

"నీ క్యాష్‌బ్యాక్ మోసం!" – PhonePe

నా ఫోన్ నోటిఫికేషన్లతో పేలిపోయింది—ఆఫర్లు, మెసేజ్‌లు, కన్ఫ్యూజన్—దీపావళి క్రాకర్స్‌లా.

ప్రసాద్ గారు ఫైనల్ వార్నింగ్ ఇచ్చారు:

“ఈసారి డబ్బులు తీసుకురా, లేకపోతే ఇక్కడికి రావద్దు!”

ఆ రాత్రి నేను నా ఊహల్లో కోర్ట్ పెట్టాను. నేను జడ్జ్—బాలయ్య క్లైమాక్స్ స్టైల్.

“ఇక చాలు ఆపండి!” అని గట్టిగా అన్నాను.

“Paytm—నీ క్యాష్‌బ్యాక్ బాగుంది కానీ సర్వర్ ఫెయిల్స్ ఎక్కువ.

PhonePe—నువ్వు ఫాస్ట్, కానీ OTP ఆలస్యం చిరాకు పెడుతుంది.

Wallet—నువ్వు నమ్మకమైనవాడివి, కానీ రాత్రి 2 గంటలకు ఫుడ్ ఆర్డర్ చేయడానికి పనికిరావు.”

అందరూ నిశ్శబ్దం.

అప్పుడే ఒక మెసేజ్ వచ్చింది:

Google Pay: “నన్ను ప్రయత్నించాలనుకుంటున్నారా, రా?”

నేను ఫోన్‌ను దాదాపు విసిరేశాను.

“ఇంకో లవర్ ఈ మసాలా కథలోనా?!”

చివరికి నేను సంధి చేసుకున్నాను:

Paytm – వీకెండ్ మూవీ టికెట్లు

PhonePe – డైలీ చాయ్, బిర్యానీ పేమెంట్స్

Wallet – ఎమర్జెన్సీకి, ఇంటర్నెట్ లేకపోతే



UPI రివల్యూషన్ నా జీవితాన్ని మార్చింది—

కానీ నా మైండ్ మాత్రం ఇంకా మిర్చి బజ్జీ లాగా కాలుతూనే ఉంది! 🔥

Knowledge Share Bytes

RBI's Revised Nomination Frame Work : Strengthening Customer Protection



1. Multiple Nominees Permitted upto 4 individuals

* Customers can now nominate up to four nominees for deposit accounts. They may choose either:

* **Successive nomination** – Nominees receive the proceeds one after another in the order specified; or

* **Simultaneous nomination** - Account holder specify the percentage share payable to each nominee.

2. Lockers and Safe Custody

For safe deposit lockers and articles kept in safe custody, customers can nominate up to four persons through successive nomination. This ensures a clear and orderly transfer of access or custody after the customer's death.

3. Easy Registration and Modification

Banks must provide nomination facilities at account opening and also allow customers to add, modify, or cancel nominations at any time. Banks are required to acknowledge such requests promptly in accordance with RBI directions.

4. Greater Customer Awareness

Banks are expected to educate customers about the benefits of nomination and encourage them to register nominees to avoid legal complications and delays in claim settlement. Importantly, customers cannot be denied an account simply because they choose not to make a nomination.

Customer-Induced Transactions: An Important Step Towards KYC Compliance

A Customer-Induced Transaction is defined by RBI which are in nature of

Financial Transactions

a) ATM/ Cash withdrawal/deposit
b) RTGS / NEFT/ IMPS /UPI/ AePS/ ABPS Transactions
c) Internet Banking Transactions
d) Debit Card Transactions
e) Transfer of funds from / to the linked CBDC(e-Rupee) account
f) Cheque Clearing
g) Remittance of funds by way of demand drafts
h) Cash withdrawal by third party through cheque
I) Standing Instructions issued by the customer
j) NACH Debit / Credits
k) Term Deposit Interest / proceeds
l) Dividend on shares/Interest on Debentures or any other investment proceeds
m) Direct Benefit Transfer (DBT) credits
n) Refunds like refunds related to e-commerce payments, Income Tax Returns, etc.
o) National Electronic Toll Collection (NETC) debits

RBI has also clarified that periodic KYC updation completed by the customer, either by visiting the branch or through approved digital channels, will be treated as a customer-induced activity for the purpose of determining the operational status of the account. This ensures that customers who visit the bank solely for KYC compliance are not inconvenienced by having their accounts classified as inoperative.

On the other hand, transactions initiated by the bank such as interest credits, recovery of service charges, penalties, taxes, or automatic system-generated entries are not considered customer-induced transactions.

Key Takeaways

* Customer-induced transactions help keep accounts active.

* Periodic KYC updation is recognized as a customer-induced activity.

* Bank-generated credits or debits are not customer-induced transactions.

* Customers should regularly operate their accounts or complete KYC to avoid inoperative status.

* Timely KYC compliance ensures uninterrupted banking services and better customer experience.

సహకార బ్యాంకింగ్‌లో అత్యంత విజయవంతమైన నమూనాలు రాబోబ్యాంక్, డెజార్డిన్స్ గ్రూప్

శ్రీలేఖ మన్నే
డిప్యూటీ మేనేజర్,
ఎడ్యుకేషన్ & ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్

ఆధునిక బ్యాంకింగ్ రంగం అనగానే మనకు కేవలం లాభాలే పరమావధిగా నడిచే ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు లేదా ప్రభుత్వ నిబంధనలతో సాగే ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే గుర్తుకొస్తాయి. కానీ, లాభాపేక్ష లేకుండా, "సభ్యుడే యజమాని" అనే ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ అలయన్స్ (ICA) సహకార సూత్రాలను వంద శాతం పాటిస్తూ, ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన, బిలియన్ డాలర్ల ఆర్థిక సామర్థ్యం ఉన్న బ్యాంకులుగా ఎదగడం సాధ్యమేనని రెండు అంతర్జాతీయ సంస్థలు నిరూపించాయి. అవే నెదర్లాండ్స్‌కు చెందిన రాబోబ్యాంక్ (Rabobank) మరియు కెనడాకు చెందిన డెజార్డిన్స్ గ్రూప్ (Desjardins Group).

ఈ రెండు బ్యాంకుల విజయగాథ, అవి అనుసరిస్తున్న సహకార వ్యూహాల గురించిన ప్రత్యేక విశ్లేషణ:

రాబోబ్యాంక్ (నెదర్లాండ్స్) ప్రపంచ ఆహార భద్రతకు సహకార అండ

19వ శతాబ్దపు 'రైఫైసెన్' (Raiffeisen) వ్యవసాయ సహకార ఉద్యమం నుండి పుట్టిన రాబోబ్యాంక్, నేడు ప్రపంచంలోనే వ్యవసాయ, ఆహార రంగాల ఫైనాన్సింగ్‌లో అగ్రగామిగా నిలిచింది. ఒక బహుళ జాతీయ స్థాయి వ్యాపారాన్ని నిర్వహిస్తూనే, సహకార మూలాలను కోల్పోకుండా ఉండటం దీని ప్రత్యేకత.

ఆర్థిక విజయం మరియు పరిధి

ఆర్థిక బలం: సుమారు € 630 బిలియన్లకు పైగా ఆస్తులతో, ప్రపంచంలోని టాప్-50 బ్యాంకుల జాబితాలో స్థానం సంపాదించుకుంది.

వ్యాపార విస్తరణ: 34కు పైగా దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తూ, 90 లక్షల మందికి పైగా ఖాతాదారులను కలిగి ఉంది. ఇటీవల 2025 ముగింపు నాటికి ఈ బ్యాంకు ఏకంగా €4.95 బిలియన్ల నికర లాభాన్ని ఆర్జించింది.

సహకార సూత్రాల అమలు

రాబోబ్యాంక్ ఏ స్టాక్ మార్కెట్‌లోనూ లిస్ట్ కాలేదు. దీనికి బయటి పెట్టుబడిదారులు ఎవరూ ఉండరు.

ప్రజాస్వామ్య నియంత్రణ (Democratic Member Control): ఈ బ్యాంకు నెదర్లాండ్స్‌లోని 24 లక్షల మంది సభ్యుల సొంతం. స్థానిక బ్రాంచ్‌ల సభ్యుల నుంచి ఎన్నికైన ప్రతినిధులతో కూడిన **'జనరల్ మెంబర్స్ కౌన్సిల్'** బ్యాంకు యొక్క అత్యున్నత నిర్ణయాలను తీసుకుంటుంది.

క్రాస్-గ్యారెంటీ విధానం (Cooperation among Co-operatives): రాబోబ్యాంక్ అనేది కేంద్ర నియంత్రణ గల ఒంటి సంస్థ కాదు. ఇది 70కి పైగా స్వతంత్ర స్థానిక సహకార బ్యాంకుల సమాఖ్య. ఒక బ్రాంచ్ లేదా స్థానిక బ్యాంకు కష్టాల్లో పడితే, మిగిలిన బ్యాంకులు పరస్పరం రక్షణగా నిలిచే 'క్రాస్-గ్యారెంటీ' వ్యవస్థ దీని సొంతం.

సమాజానికి తిరిగి ఇవ్వడం: తమ లాభాలను బ్యాంకును మరింత బలోపేతం చేయడానికి మరియు సామాజిక, పర్యావరణ ప్రాజెక్టులకు (ఇటీవల సామాజిక కార్యక్రమాలకు దాదాపు €292 మిలియన్లు కేటాయించింది) వినియోగిస్తుంది.

2. డెజార్డిన్స్ గ్రూప్ (కెనడా) – ఉత్తర అమెరికాలోనే అతిపెద్ద క్రెడిట్ యూనియన్ సమాఖ్య

కెనడాలోని క్యూబెక్ ప్రాంతంలో 1900 సంవత్సరంలో అల్ఫోన్స్ డెజార్డిన్స్ చేత ఈ సంస్థ స్థాపించబడింది. వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి సామాన్య కార్మికులను, స్థానిక సమాజాలను రక్షించడమే ధ్యేయంగా ప్రారంభమైన డెజార్డిన్స్, నేడు ఉత్తర అమెరికాలోనే అతిపెద్ద ఆర్థిక సహకార సమాఖ్యగా ఎదిగింది.

ఆర్థిక విజయం మరియు పరిధి

ఆర్థిక బలం: డెజార్డిన్స్ గ్రూప్ దాదాపు $510 బిలియన్ల (CAD) ఆస్తులను నిర్వహిస్తోంది.

మార్కెట్ స్థానం: కెనడాలో రీటైల్ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, వెల్త్ మేనేజ్‌మెంట్ రంగాల్లో అత్యంత నమ్మకమైన సంస్థగా పేరుగాంచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో $3.8 బిలియన్ల మిగులు ఆదాయాన్ని (Surplus Earnings) సాధించింది.

సహకార సూత్రాల అమలు

డెజార్డిన్స్ గ్రూప్ యొక్క **'కైసెస్ పాప్యులైర్స్'** (స్థానిక క్రెడిట్ యూనియన్లు) రోజువారీ కార్యకలాపాలు సహకార సిద్ధాంతాలకు అద్దం పడతాయి:

ఒక సభ్యుడు – ఒక ఓటు (One Member, One Vote): బ్యాంకులో ఖాతా తెరిచిన ప్రతి ఒక్కరూ ఇందులో యజమానే అవుతారు. ఖాతాలో ఎంత ఎక్కువ బ్యాలెన్స్ ఉన్నా సరే, ఓటింగ్ సమయంలో ప్రతి సభ్యునికీ ఒకే ఓటు హక్కు ఉంటుంది. దీనివల్ల ధనవంతుల పీడన లేకుండా సామాన్యుల చేతిలోనే నిర్ణయాధికారం ఉంటుంది.

సభ్యుల డివిడెండ్ (Surplus Distribution): బ్యాంకుకు వచ్చిన లాభాల్లో పెద్ద మొత్తాన్ని 'మెంబర్ డివిడెండ్' (Member Dividend) రూపంలో నేరుగా సభ్యుల ఖాతాలకే జమ చేస్తారు. 2025లో డెజార్డిన్స్ తన సభ్యులకు $505 మిలియన్ల డివిడెండ్‌ను మరియు స్థానిక కమ్యూనిటీ నిధులకు $133 మిలియన్లను పంపిణీ చేసింది.

ఆర్థిక అక్షరాస్యత మరియు సామాజిక బాధ్యత: లాభాల సంపాదన కంటే సమాజ శ్రేయస్సే ముఖ్యమని భావిస్తూ, గృహ నిర్మాణ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రాబోయే మూడేళ్లలో 10,000 గృహాల నిర్మాణానికి ఈ సంస్థ ప్రత్యేక నిధులు కేటాయించింది.

ఈ రెండు ఆర్థిక దిగ్గజాల నిర్మాణ శైలి మరియు కార్యకలాపాల సరళిని పరిశీలిస్తే కొన్ని స్పష్టమైన వ్యత్యాసాలు కనిపిస్తాయి. నెదర్లాండ్స్‌కు చెందిన రాబోబ్యాంక్ ప్రధానంగా వ్యవసాయ రంగం, అంతర్జాతీయ ఆహార సరఫరా గొలుసు (గ్లోబల్ ఫుడ్ సప్లై చైన్) మరియు రీటైల్ బ్యాంకింగ్‌పై దృష్టి సారిస్తుంది. దీనికి విరుద్ధంగా, కెనడాకు చెందిన డెజార్డిన్స్ గ్రూప్ స్థానిక రీటైల్ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ (భీమా) మరియు వెల్త్ మేనేజ్‌మెంట్ సేవలకే ప్రాధాన్యత ఇస్తుంది. నిర్మాణ పరంగా చూస్తే, రాబోబ్యాంక్ అనేది స్థానిక స్వతంత్ర సహకార బ్యాంకుల సమాఖ్యగా (ఫెడరేటెడ్ స్ట్రక్చర్) పనిచేస్తుంది; మరోవైపు డెజార్డిన్స్ గ్రూప్ డిపాజిటర్ల పూర్తి యాజమాన్యంలో నడిచే క్రెడిట్ యూనియన్ల నెట్‌వర్క్‌గా సాగుతుంది. ఇక వీటి ప్రత్యేకత విషయానికి వస్తే, రాబోబ్యాంక్ అంతర్జాతీయ స్థాయి కార్పొరేట్ వ్యాపారాన్ని కూడా సహకార పద్ధతిలో నడపవచ్చని నిరూపించి ఒక ఉదాహరణగా నిలిచింది. కాగా, డెజార్డిన్స్ గ్రూప్ ప్రజాస్వామ్య ఓటింగ్ విధానాన్ని, లాభాలను నేరుగా సభ్యులకు డివిడెండ్ రూపంలో పంచే పద్ధతిని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తూ ఒక స్వచ్ఛమైన సహకార నమూనాకు (ప్యూర్ కో–ఆపరేటివ్ మోడల్) అద్దం పడుతోంది.

ముగింపు :

రాబోబ్యాంక్ మరియు డెజార్డిన్స్ గ్రూప్‌ల దశాబ్దాల అనుభవాల నుండి ప్రపంచవ్యాప్త సహకార రంగానికి లభించే అత్యంత ముఖ్యమైన పాఠం ఏంటంటే వాణిజ్యపరంగా భారీ స్థాయి విజయాన్ని సాధిస్తూనే తమ సహకార మూలాలను మరియు సిద్ధాంతాలను కాపాడుకోవడం సాధ్యమే. సాధారణంగా బ్యాంకులు పెద్దవి అవుతున్న కొద్దీ నిర్ణయాధికారం కొద్దిమంది చేతుల్లోకి వెళ్తుంది. కానీ ఈ రెండు సంస్థలు "ఒక సభ్యుడు – ఒక ఓటు" అనే ప్రజాస్వామ్య నియంత్రణను మరియు స్థానిక సభ్యుల కౌన్సిల్స్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేశాయి. దీనివల్ల బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎంత అంతర్జాతీయ స్థాయికి చేరినా, వాటి యాజమాన్యం మరియు నియంత్రణ మాత్రం ఎల్లప్పుడూ క్షేత్రస్థాయి ఖాతాదారుల (సభ్యుల) చేతుల్లోనే భద్రంగా ఉంటుందని మనకు అర్థమవుతుంది.

మరో కీలకమైన పాఠం "ఆర్థిక స్థిరత్వం మరియు సంక్షోభ రక్షణ" : రాబోబ్యాంక్ అనుసరిస్తున్న 'క్రాస్–గ్యారెంటీ' విధానం ద్వారా స్థానిక బ్రాంచ్‌లు ఒకదానికొకటి రక్షణగా నిలుస్తాయి. దీనివల్ల ఏదైనా ఒక ప్రాంతంలో నష్టాలు వచ్చినా మొత్తం నెట్‌వర్క్ కూలిపోకుండా ఉంటుంది. అలాగే, వచ్చిన లాభాలను కేవలం బయటి పెట్టుబడిదారులకు డివిడెండ్‌లుగా పంచేయకుండా, భవిష్యత్తు అవసరాల కోసం అత్యధిక మూలధన నిల్వలను ఏర్పాటు చేసుకోవడం మరియు మిగిలిన మొత్తాన్ని 'మెంబర్ డివిడెండ్' లేదా సామాజిక నిధుల రూపంలో సమాజానికే తిరిగి ఇవ్వడం ద్వారా సభ్యులలో నమ్మకం పెరుగుతుంది. వాణిజ్య బ్యాంకుల లాగా స్వల్పకాలిక త్రైమాసిక లాభాల కోసం పరుగెత్తకుండా, దీర్ఘకాలిక సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తే ఎలాంటి ఆర్థిక మాంద్యాన్నైనా తట్టుకుని నిలబడవచ్చని ఈ బ్యాంకుల అనుభవాలు నిరూపిస్తున్నాయి.

రాబోబ్యాంక్, డెజార్డిన్స్ గ్రూప్‌ల ప్రయాణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకింగ్ రంగానికి ఒక దిక్సూచి. వాణిజ్యపరంగా అపారమైన విజయాన్ని సాధించడానికి స్టాక్ మార్కెట్లలో వాటాలు అమ్మాల్సిన అవసరం లేదని, కేవలం సభ్యుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ, పటిష్టమైన అంతర్గత నియంత్రణలను పాటిస్తే సంక్షోభ సమయాల్లోనూ స్థిరంగా నిలబడొచ్చని ఈ రెండు బ్యాంకులు నిరూపించాయి.

విశాఖనగరంలోని గాజువాక బ్రాంచి మహాసభలో ప్రసంగిస్తున్న బ్యాంకు ఛైర్మన్ శ్రీ జెవి సత్యనారాయణమూర్తి, వేదికపై సీఈవో వివిబి వరలక్ష్మి, ఈడీ రామకృష్ణారావు, డైరెక్టర్ ఏజె స్టాలిన్

విశాఖపట్నంలోని గాజువాక బ్రాంచి మహాసభకు హాజరైన వీసీబీ షేర్ హోల్డర్స్

15 రోజులు.. 60 బ్రాంచి స్థాయి మహాసభలు

సమాజంలో న్యాయాన్ని, సమానత్వాన్ని ప్రోత్సహించే సహకార సంస్థలకు మహాజనసభలు అత్యంత కీలకం. సభ్యులు ప్రత్యక్షంగా సభల్లో వారి అభిప్రాయాలు, ఆలోచనలను పాలకవర్గాల దృష్టికి తీసుకెళ్ళవచ్చు. అయితే సహకార చట్టం ప్రకారం ఆయా సంస్థల కేంద్ర కార్యాలయం నుంచి పత్రికల్లో ఒక ప్రకటన జారీ చేసి ప్రధాన కార్యాలయం లేదా ఎంపిక చేసిన ప్రాంతంలో మహాజన సభ నిర్వహించి బ్యాలెన్స్ షీటు వివరాలు వెల్లడిస్తే సరిపోతుంది. కానీ ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకుపాలకవర్గం సభ్యులంతా కేంద్ర కార్యాలయానికి రావడం కష్టమవుతుందని కాబట్టి తనకున్న అన్ని బ్రాంచిలలో సభ్యుల మహాసభలు నిర్వహించాలని నిర్ణయించి ఎప్పటి నుంచో అమలు చేస్తుంది. అయితే ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని 60 బ్రాంచిలతో 1,17,884 సభ్యులతో కొనసాగుతున్న బ్యాంకునకు తక్కువ సమయంలో ఇన్ని జనరల్‌బాడీ సమావేశాలు నిర్వహించడం కత్తిమీద సాములాంటిదే. అయితే ప్రణాళికాబద్ధంగా ఆలోచించిన పాలకవర్గం ప్రత్యేక బందాలుగా ఏర్పడి హైదరాబాద్ నుంచి అటు అనంతపురం, ఇటు శ్రీకాకుళం వరకు కేవలం 15 రోజుల్లో అన్ని బ్రాంచి స్థాయి సభ్యుల మహాసభలను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా రికార్డు నెలకొల్పింది. ఈ సభల్లో మొత్తం సభ్యుల్లో 53,000 మంది ప్రత్యక్షంగా పాల్గొనడం సహకార స్ఫూర్తిని చాటుతోంది. బ్యాంకు ఛైర్మన్ శ్రీ జేవి సత్యనారాయణమూర్తి, వైస్ ఛైర్మన్ శ్రీ చలసాని రాఘవేంద్రరరావు, ఈడీ ఆచళ్ళ రామకృష్ణారావు, బీఓఎం ఛైర్మన్ సిఎ వీరఘంట చంద్రశేఖర్, శ్రీమతి వి.వి.బి.వరలక్ష్మి, సి.ఇ.ఒ., మరువాడ గణేష్ కుమార్, డిప్యూటీ సి.ఇ.ఒ. నేతృత్వంలో ఆయా బ్రాంచిల ఇన్‌చార్జి డైరెక్టర్లు మహాసభల్లో పాల్గొన్నారు. బ్యాంకు ఆర్థిక లావాదేవీల వివరాలతోపాటు బ్రాంచి స్థాయి ఆర్థిక కార్యకలాపాలు, సంక్షేమ పథకాల అమలు వివరాలతో కూడిన నివేదికను బుక్‌లెట్ రూపంలో సభ్యులకు పంపిణీ చేయడం ఈ బ్యాంకు ప్రత్యేకతగానే చెప్పవచ్చు.సభలకు హాజరైన సభ్యుల ఆలోచనలు, సూచనలను స్వీకరించిన పాలకవర్గం, బ్యాంకు అధికారులు నమోదు చేసుకుని సమాచారం ఉన్నంతవరకు అక్కడికక్కడే వివరణలు ఇవ్వడం పారదర్శక పాలనకు అద్దం పడుతుంది. ఇదే నేపథ్యంలో బ్యాంకు నిర్వహణలో ఎదురయ్యే అంశాలను ప్రస్థావించాలంటూ వేదిక నుంచి బ్యాంకు పాలకవర్గం సభ్యులు విజ్ఞప్తులు చేయడం, వారు లేవనెత్తి అంశాలను బోర్డులో చర్చించి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య విధానాలను చాటిచెబుతుంది. సమగ్ర చర్చల అనంతరం బ్రాంచి స్థాయి జనరల్ బాడీ నుంచి దేశంలోనే ఏ బ్యాంకు అమలు చేయని విధంగా సంప్రదింపుల కమిటీల ఎన్నికలు నిర్వహిస్తూ సభ్యులను ఎన్నుకోవడం స్ఫూర్తినిస్తుంది. ఇక్కడ ఎన్నికయ్యే ప్రతినిధులను విశాఖపట్నంలో జరుగుతున్న 111వ మహాజనసభకు సాదరంగా ఆహ్వానించడం ఐక్యతను చాటుతోంది.

Achievers Corner for the Financial Year 2027

Nagole - CASA Toppers

Kukatpalli - Highest Growth in Advances

Chandanagar - Star Target Achievers

Gannavaram - Top Score in Audit

Vijayawada 1 Town - Other than Gold Loan Top Achiver

Chodavaram - Star Target Achiever

Bhemili - Star Target Achiever

Main Branch - CASA Toppers, Top Performence in Business Growth Highest Growth in Advancess

Palasa - Consistent Zero NPA

Kurmannapalem - Top Scores in Audit

Gajuwaka - Top Performance in Digital Penitration

Vizianagaram - Consistent Zero NPA

పరస్పర సహకారమే మన నినాదం

Published by : **EDITORIAL BOARD**

Compiled by : **SREELEKHA MANNE,** Deputy Manager, Education & Training Dept.

THE VISAKHAPATNAM COOPERATIVE BANK LTD.

(Regd. No. MSCS/CR/1101/2014) **(MULTI STATE COOPERATIVE BANK)**

CENTRAL OFFICE : # 47-3-27/3, 5th Lane, Dwarakanagar, Visakhapatnam-530 016